بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 7 సంచిక : 18

వార్షిక చందా 575/-రూ॥

05 మే, 2022 క్రీ, శ. 03 షవ్వాల్ 1443 హి, ఖ. 05 హిజ్రత్, 1401 హి, శ.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

شَهۡرُ رَمَضَانَ الَّذِیۡۤ اُنۡزِلَ فِیۡهِ الۡقُرۡاٰنُ
هُدًی لِّلنَّاسِ وَبَیِّنٰتٍ مِّنَ الۡهُدٰی وَالۡفُرۡقَانِ ۚ
فَمَنۡ شَهِدَ مِنۡکُمُ الشَّهۡرَ فَلۡیَصُمۡهُ (بقرہ:186)

**అనువాదం:** మానవులకు హితోపదేశముగా స్పష్టమైన నిరూపణలతో, సత్యాసత్యముల తారతమ్యమును వివరించు అంశములతో ఖుర్ఆన్ రమజాన్ మాసంలో అవతరించబడెను. కనుకన మీలో ఎవ్వడైనను ఈ మాసము పొందినచో ఉపవాస నియమమును పాటించవలెయును. **(బఖ్రహ్ :186).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِهٖ وَاَمۡرِهٖ

అల్లాహ్ శాపముకు భయపడుము. అతడు పరిశుద్ధుడు, అభిమానవంతుడు. దుష్టుడు అల్లాహ్ సామీప్యమును పొందలేడు. గర్వితుడు అతని సామీప్యమును పొందలేడు. దుర్మార్గుడు అతని సామీప్యమును పొందలేడు.

## హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశములు:

వినాశక మార్గాలకు భయపడుము. దైవభీతిని కల్గియుండుము మరియు ధార్మికతను అవలంభించుము. ప్రాణులను పూజించకుము. తమ ప్రభువు వైపు పూర్తిగా మరులుము. ప్రపంచము పట్ల అయిష్టమును వ్యక్తపర్చుము. అతనికే అంకితమైపోవుము. అతని కొరకే జీవించుము. అతడు పవిత్రుడైనందున అపరిశుభ్రతలన్నింటిని, పాపములన్నింటిని అతని కొరకే విడనాడుము. నీవు రాత్రియంతయు ధార్మికతతో గడిపినావని నీ కొరకు ప్రతి ఉదయం సాక్ష్యమివ్వ వలెను. నీవు పగలంతయు ధార్మికతతో గడిపినావని నీ కొరకు ప్రతి రాత్రి సాక్ష్యమివ్వ వలెను. ప్రపంచీకుల శాపనార్థములకు భయపడకుము. అవి చూస్తుండగానే పొగ మాదిరిగా మాయమగును. అవి పగలును రాత్రిగా మార్చలేవు. కావున మీరు అల్లాహ్ శాపమునకు భయపడుము. అది ఆకాశము నుండి పడును. అది ఎవరిపైపడునో వారి ఇహపరలోకములను నాశనం చేయును. మీరు కపటమును అవలంభించి తమను తాము కాపాడుకోలేరు. ఎందుకనగా మీ ఆరాధ్యదైవమైన ఆ భగవంతుడి దృష్టి మానవుని పాతాళమును కూడ చూచును. మీరు అతనిని మోసగించగలరా?. కనుక మీరు సాధువులుగా, పవిత్రులుగా, పరిశుద్ధులుగా, సత్యవాదులుగా మారుము. మీలో కొంచమైన కపటము మిగిలియున్నను అది మీలో నున్న ప్రకాశమునంతటిని కనుమరుగు చేయును. మీలో ఏ కోణ లోనైన గర్వము, కపటము, స్వార్థము, అలసత్వము ఉన్నచో మీరు స్వీకరించబడుటకు అర్హులు కారు. మీరు కేవలం కొన్ని విషయములనాచరించి మా వంతు పని మేము చేసితిమని భావించి తమను తాము మోసగించుకోకుము. ఎందుకనగా మీలో సంపూర్ణ పరివర్తనం రావాలని అల్లాహ్ ఆశిస్తున్నాడు. అతడు మీ నుండి ఒక మరణంను కోరుచున్నాడు. తద్వారా అతడు మిమ్ము జీవింపజేయును. కనుక మీరు తొందరగా పరస్పరము సంధి చేసుకొనుడు, మీ సోదరుల దోషములను క్షమించుము. తన సోదరునితో సంధికి రాజీపడని వాడు జిత్తులమారి. అతడు నాశనము చేయబడును. ఎందుకనగా అతడు విభేదాలను సృష్టింస్తున్నాడు. మీరు మీ మనోవాంఛలను అన్ని కోణాల నుండి విడనాడుము. పరస్పర వ్యతిరేకతలను దూరము చేసుకొనుము. సత్యవంతులై అసత్యుని వలే వినమ్రతతో జీవించుము, ఫలితముగా మీరు క్షమించబడుదురు. స్థూల స్వార్థబుద్ధిని విడనాడుము. ఏ ద్వారము కొరకు మీరు పిలువ బడుదురో అట్టి ద్వారములోనికి ఒక స్వార్థబుద్ధుడు ప్రవేశించలేడు. దేవుని నోటి నుండి వెలువడిన వాటిని నేను ప్రకటించినను వీటిని నమ్మని వాడు ఎంతో దురదృష్టవంతుడు. ఆకాశం నందు మీతో అల్లాహ్ సంతోషపడాలని మీరు కోరుకున్నచో మీరందరు పరస్పరము ఒకే తల్లి బిడ్డలుగా మారుము. తన సోదరుని పాపములను అధికముగా క్షమించువాడే మీలో అందరికన్న గొప్పవాడు. కక్షగట్టి క్షమించని వాడు అభాగ్యుడు. కనుక అతనికి నాలో భాగము లేదు. అల్లాహ్ శాపముకు భయపడుము. అతడు పరిశుద్ధుడు, అభిమానవంతుడు. దుష్టుడు అల్లాహ్ సామీప్యమును పొందలేడు. గర్వితుడు అతని సామీప్యమును పొందలేడు. దుర్మార్గుడు అతని సామీప్యమును పొందలేడు. మోసగాడు అతని సామీప్యమును పొందలేడు. అతని నామము పట్ల పౌరుషంలేని ప్రతి ఒక్కరు అతని సామీప్యమును పొందలేరు. కుక్కలు, చీమలు, గద్దల వలే ప్రపంచమును దోచుకొను వారు, ప్రాపంచిక భోగభాగ్యములు అనుభవించు వారు అతని సామీప్యమును పొందలేరు. ప్రతి అపవిత్ర నేత్రం అతని నుండి దూరముండును. ప్రతి అపవిత్ర హృదయము అతని నెరుగదు. అతని కొరకు అగ్నిలో పడువాడు, అగ్ని నుండి ముక్తిని పొందును. అతని కొరకు ఏడ్చువారు నవ్వుదురు. అతని కొరకు ప్రపంచమును వీడినవాడు దానిని పొందును. మీరు సహృదయముతో, సత్యతతో, సత్సంకల్ప అడుగులతో దేవునికి మిత్రులగుము. ఫలితముగా అతడు కూడ మీ మిత్రుడగును. మీరు మీ అధీనులు, మీ భార్య పిల్లలు, మీ అభాగ్య సోదరుల పట్ల దయ చూపుము. ఫలితముగా ఆకాశమునందు మీపై దయ చూపబడును. మీరు నిజానికి అతని వారైపోవుము. ఫలితముగా అతడు కూడ మీవాడైపోవును. ప్రపంచము వేల ఆపదలకు నిలయం. అందులో ఒకటి ప్లేగ్ వ్యాధి. కావున మీరు దేవునితో పటిష్టబంధమును ఏర్పర్చుకొనుము, ఫలితముగా అతడు ఆ ఆపదలను మీ నుండి దూరము చేయును. ఆకాశం నుండి అనుమతి లేనిదే భూమండలంపై ఏ ఆపద సంభవించదు. ఆకాశం నుండి అనుగ్రహం దిగనిదే భూమండలం నుండి ఏ ఆపద తొలిగిపోదు. కనుక మీరు కొమ్మలను విడిచి వేరును పట్టుకొనుటలో తెలివి నుపయోగించుము. మిమ్ములను ఔషధమును, ఉపాయములను ఉపయోగించ కూడదని నిలవరించడం లేదు. కాని వాటిపైనే ఆధారపడుటను నిషేదించడమైనది. అల్లాహ్ కోరినదే చివరికి జరుగును. ఒకవేళ ఎవరైన శక్తినికల్గియున్నను అల్లాహ్‌ను నమ్ముకొను స్థానమే అన్నింటికన్న గొప్ప స్థానమని ఎరుగుము. మీ కొరకు ఒక ముఖ్యమైన హితోపదేశము నిచ్చుచున్నాను. అదేమనగా ఖుర్ఆన్‌ను వియోగుల వలే వదిలి వేయకుము. అందులోనే మీ జీవితము గలదు. ఖుర్ఆన్‌ను ఆదరించు వారు ఆకాశమందు గౌరవించబడుదురు. ప్రతి హదీసు, ప్రతి సుభాషితముపై ఖుర్ఆన్‌కు ప్రాముఖ్యత నిచ్చువారు ఆకాశము నందు అగ్రగణ్యులుగా నిలుచుదురు. సర్వ మానవుల మార్గదర్శనము కొరకు భూమండలంపై ఖుర్ఆన్ తప్ప మరొక గ్రంథము లేదు.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు:

✿ హజ్రత్ అబూహురైరహ్ రజి యల్లాహ్ తాలా అన్హు ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఎవరైతే అల్లాహ్ మార్గంలో ఒక జత (దుస్తువుల)ను ఖర్చు (దానం) చేయుదురో అతనిని స్వర్గపు ద్వారపాలకులు ఓ అల్లాహ్ దాసుడా! అని పిలుస్తూ, ఇది (ద్వారము) ఉత్తమమైనది అని తెల్పుదురు. కావున నమాజ్ సల్పువారు నమాజ్ ద్వారము నుండి పిలువబడుతారు. జిహాద్ చేయువారు జిహాద్ ద్వారము నుండి పిలువబడుతారు, ఉపవాస నియమమును పాటించు వారు రయ్యాన్ ద్వారము ద్వారా పిలువబడుతారు. దాన ధర్మాలు చేయువారు దాన ధర్మాల ద్వారము నుండి పిలువబడుతారు. హజ్రత్ అబూబకర్ రజి యల్లాహ్ తాలా (ఈ విషయాన్ని విని) ఇలా అభ్యర్థించారు. ఓ దైవ ప్రవక్తా! నా తల్లి దండ్రులు మీకు అంకితమైపోవుదురు గాకా! ఈ ద్వారముల ద్వారా పిలువబడిన వారికి ఎలాంటి ఇతర అవసరము ఉండదా?. (హుజూర్ మీరు తెలుపండి) ఈ ద్వారాలన్నింటి నుండి పిలువబడు వ్యక్తి ఎవరైన ఉన్నారా? హుజూర్ (స) ఇలా సమాధానం ఇచ్చారు: అవును తప్పకుండా పిలువబడువారు ఉన్నారు. నీవు కూడ వారిలో ఒకరివి అని నేను భావిస్తున్నాను.

నోట్: హజ్రత్ సయ్యద్ జైనుల్ ఆబిదీన్ వలి ఉల్లాహ్ షా రజి గారు ఇలా తెలిపారు: జౌవ్‌జైనా అనగా అన్ని రకాలకు చెందిన జంటలు అని కూడ అర్థం. దీనిని గూర్చి వివరముగా తెలుసుకోవడం కోసం కితాబుల్ జిహాద్, బాబ్ ఫజలుల్ అఫ్ఖతు ఫి సబీలుల్లాహ్ కు చెందిన కథనము 2841ను చదవండి.

(సహి బుఖారి, కితాబుస్సౌమ్, ప్రచురణ ఖాదియాన్ 2008)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం:- ()

వారి దృష్టిలో దైవమును మానవుడు సృష్టించాడనే ఆలోచన గలదు. ఒక వేళ దేవుని అస్థిత్వం ఉన్నదని నిర్ధారణ అయినచో అది మానవ మేధస్సు యొక్క అభివృద్ధిగానే భావించబడుచున్నది. అంతకు మించి మరొకటి లేదు. వారి దృష్టిలో మానవుడు ఒక మంచి ఆదర్శవంతుడి అన్వేషణలో ఉండగా వారికి మానవునిలో వారి ఆలోచనలకు అనుగుణమైనటు వంటి ఆదర్శవంతుడు లభించకపోవడంతో వారు మానవులకు అతీతమైన ఒక రూపాన్ని ఏర్పర్చుకొనిరి. ఉహాగానాలలో ఒకరూపాన్ని కల్పించుకొనిరి. ఆ రూపాన్ని శిల్పించడంలో ప్రథమముగా వారు సఫలీకృతులు కాకపోవడం వలన క్రమ క్రమంగా ఆలోచించుకుంటు చాలా వృద్ధి సాధించి ఒక పరిపూర్ణమైన రూపాన్ని శిల్పించడం జరిగినది. ఆ శిల్పానికే దైవమని నామకరణం చేయడమైనది. ఇది ఆ కాలపు తత్వవేత్తల దృష్టిలో గల దేవుని చరిత్ర. నేడు కూడ చాలా జనులు దీనినే చరిత్రగా చెప్పుకోవడం జరుగుతుంది.

ఈ విధముగా వారు దేవున్ని కూడ ప్రపంచపు సృష్టిగా నిర్ధారించారని హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ ర.అ తెల్పడం జరిగినది.

నాటి తత్వవేత్తలు స్వయంప్రతిపత్తిన దైవాన్ని సృష్టించుకొన్నారు. అంతేగాక వారు రూపకల్పన చేసుకున్న దైవంపై విశ్వాసాన్ని పెంచుకున్నారు. కాని తదుపరి తత్వవేత్తలు, లేదా అభివృద్ధి చెందిన వారు ఇలాంటి ప్రపంచిక దైవము వలన నెమ్మ నెమ్మదిగా ధర్మము నుండి దూరమైనారు. నేడు ఈ ఆలోచనల వల్లనే దేవుడు ఒక విగ్రహంగా మారాడు. నేటి తత్వవేత్తలు నాస్తికము వైపు అడుగు వేయుచు విద్యా, ముందు చూపు పేరిట పాశ్చాత్య దేశపు అధిక ప్రజలు దైవ ఉనికినే నిరాకరించుచున్నారు. ప్రవర్తనలను, ప్రాపంచిక ప్రగతినే సర్వముగా భావించుచున్నారు. ఈ నాస్తికుల ఆలోచనలను నేడు మౌల్వీలు మరింత పెంచుచున్నారు. ప్రతి దానిని ధర్మ భాగముగా చేసి విచిత్ర మూర్ఖత్వమును వ్యాపింప చేయుచున్నారు. ఈ విధముగా మనము చూచినచో నేటి మౌల్వీలు కూడ తప్పిదములో యున్నారు. ధర్మమును ప్రాపంచికముగా భావించేవారు కూడ తప్పిదములో యున్నారు.

అహ్మదీయులైన మనము అదృష్టవంతులము. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయముల నుండి మనందరిని రక్షించి వాస్తవమును అర్థము చేసుకొనుటకు మనకు మార్గదర్శనము చూపినారు. వారిట్లనిరి. ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూడుము. ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహివసల్లం విషయాలన్నింటి వాస్తవములను తెలిపిరి. ప్రతి విషయములో మధ్యే మార్గమును అవలంభించి దాని హక్కులను చెల్లించుట ధర్మమనిరి. ఇదే వాస్తవమైన ధర్మము. వారు మరల ఇలా తెల్పిరి. ప్రార్థన చాలా అవసరమే. కాని మానవ జన్మ ఉద్దేశములో "వలి నఫ్‌సిక హక్కున్, వలి జౌజిక హక్కున్, వలి జారిక హక్కున్" ఉన్నది. అనగా నీ మనసుకు నీ పై హక్కు గలదు, నీ భార్యకు నీపై హక్కు గలదు, నీ పొరుగు వారికి నీపై హక్కు గలదు. వీటిని పొందుటకు మనము మూడు రకాల మార్గములను అవలంభించవలసి యుండును. మొదటి విషయము దుఆ, అల్లాహ్ వైపు మొకరిల్లుట. రెండవ విషయము మానసిక కోరికలను, భావాలను అదుపు చేసుకొనుట, మానవ మనస్సును గమనించుట. మూడవ విషయము తన కార్యము, వృత్తిలో నిజాయితితో వ్యవహరించుట. ప్రాపంచిక, సామాన్య విజ్ఞాన విద్యను నేర్చుకొనుట కూడ అనివార్యము.

ఒక వేళ మనము గమనించినచో మనస్సు హక్కును నెరవేర్చుటకు దుఆ, అల్లాహ్ తాలా తో అనుబంధమును తప్పనిసరిగా పెంచుకొనవలెను. మనోవాంఛలపై ఆధిపత్యంను సాధించుట తప్పనిసరి. మనోభావాలే కొన్ని సంధర్భాలలో అదుపు తప్పడం వలన మనపై గల మన మనస్సు హక్కులను నెరవేర్చలేని స్థితి ఏర్పడును. లేదా మన మనస్సును బాధించు వారమగుదుము. మనం విజ్ఞానాన్ని పెంచుకొని, వృత్తి ధర్మాన్ని పాటించి, మన జీవితపు ఆధ్యాత్మిక, ప్రవర్తనల, ఆదాయపు స్థితిగతులను మెరుగుపర్చుకోగలము. ఇదే విధంగా తమ కుటుంబ సభ్యుల బాధ్యతలను నెరవేర్చుటకు, మనోభావాలను అనుచుటకు, ప్రాపంచిక అవసరాలను తీర్చుకొనుటకు కూడ దుఆ ఉపయోగపడును. అదేవిధంగా మన చుట్టు ప్రక్కల వారి హక్కులను కూడ నెరవేర్చవలసిన బాధ్యత కూడ మనపైనే గలదు. అనగా సమాజపు హక్కు కూడ మనము వారికొరకు దుఆ చేసినప్పుడే వారి హక్కుగా పూర్తి అగును. వారి మనస్తత్వమును గ్రహించి వారికనుగుణంగానే ధార్మిక సందేశమును అందించవలెను. అందించాలి కూడ. ధర్మమును గూర్చి తెలియజేయుట కూడ వారి హక్కుయే. అంతేగాక విజ్ఞాన పరంగా అభివృద్ధి చెందుతు, వృత్తి బాధ్యతలను నెరవేర్చుతు, అందరం కలసికట్టుగా దేశ పురోగతిలో భాగసామ్యం కావలెయును. అప్పుడే తోటివారి హక్కులను, సమాజ హక్కులను నెరవేర్చిన వారమగుదుము. ఈ విధంగా సమాజంలోని ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతలను నెరవేర్చినచో ఆ సమాజం ఆధ్యాత్మికంగా, ప్రవర్తనల పరంగా, ప్రపంచ పరంగా అభివృద్ధి చెంది ఒక చక్కటి ఉదాహరణగా నిల్చును.

దైవము మరియు ధర్మమును గూర్చి నేను తెల్పిన విషయములను ముస్లిములు గుర్తించక పోవడమే ముస్లిముల దురదృష్టమునకు కారణం. తమ మానసిక భావాలను ధర్మమని భావించిరి. అల్లాహ్ పంపిన ధర్మమునకు ప్రాధాన్యత ఇవ్వలేదు. దానికి ప్రాధాన్యత ఇచ్చినచో ఇతర విషయములను గుర్తుంచుకొనేవారు. కాని తమ మానసిక కోరికలను ధర్మముగా భావించి వాటినే ఆచరించుచున్నారు. ఫలితముగా ఇతరులకు ఇస్లాం ప్రత్యేకతలను తెలుపే బదులు తమ స్వంత మానసిక ధర్మమును ఆచరించుచు ముస్లిములు ఇతర ముస్లిముల తలలు నరుకుచున్నారు. వారికి ధర్మము, ప్రపంచము రెండు లభించలేదు. ఇతర ధనికుల ముందు చేతులు చాపుచున్నారు. నేటి ముస్లిం ప్రపంచములో మనకు ఇదే కనిపించుచున్నది. పాశ్చాత్య దేశములు ధర్మమును ప్రాపంచికము క్రిందకు తెచ్చినను వారు ప్రపంచమును మాత్రము పొందినారు. నిస్సందేహముగా వీరు కూడ మార్గభ్రష్టులైనారు. కాని వారు కొరుకున్న లక్ష్యమునకు మాత్రం చేరుకున్నారు. ముస్లింలకు అటు ధర్మము లభించలేదు. ఇటు ప్రపంచము లభించలేదు.

ఈ ఇరు రకాల ప్రజల సంస్కరణ కొరకు ఈ కాలములో హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అల్లాహ్ పంపినాడు. అల్లాహ్ ఇటువంటి స్థితులలోనే తమ ప్రవక్తలను పంపును. వారు సరియైన రీతిలో మార్గదర్శనము చేసి ధర్మమును ధర్మముగా, ప్రవర్తనలను ప్రవర్తనలుగా, ప్రపంచమును ప్రపంచముగా సూచింతురు. బాహ్య రూపంలో వారు ఆధ్యాత్మిక సందేశమును తీసుకొని వత్తురు. కాని ఈ మూడు విషయముల మధ్య ప్రగాఢ సంబంధము గలదు. ఆధ్యాత్మికములో ఉన్నతి వలన ప్రవర్తనలు మంచివగును. ప్రవర్తనలు మంచిగైనప్పుడు ప్రపంచ వ్యవహారాలు కూడ మెరుగుపడును. కాని ప్రపంచము మెరుగైనచో ప్రపంచములోని ప్రతి ఒక్కటి వారికి లభించుట అనివార్యము కాదు. అభివృద్ధి చెందుచున్న వారి ప్రవర్తనలు సరైనవిగా యుండవచ్చును. ప్రవర్తనలు సరిగ్గా ఉన్న వారి ధర్మము కూడ సరిగ్గా ఉండవచ్చును. ఇందుకు గల కారణం ఏమనగా అల్లాహ్ యొక్క ఉద్దేశము మానవున్ని తనవైపునకు ఆకర్షించుకోవడమే. ఇదే మానవ జన్మతాః లక్ష్యం. అందుకే అతను ప్రవర్తనల మార్పును, ప్రాపంచిక అభివృద్ధిని ధర్మమునకు అనుసంధానం చేయడమైనది. తద్వారా ఎవరైతే ధర్మము వైపు ఆసక్తి కనబర్చుతారో వారికి మిగిలినవన్ని వాటంతట అవే లభించును. అల్లాహ్ తాలా ఇలా తెల్పెను. సంపూర్ణ విశ్వాసునికి ప్రగతులన్ని లభించును. కాని ఎవరైతే ప్రపంచ ప్రియులలో జల్ల సా'యుహుం ఫిల్ హయాతి ద్దున్యా (కహ్ఫ్;105) అనగా ప్రయత్నములన్ని ప్రపంచంలోనే మాయమగునని అల్లాహ్ తెల్పెను. హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ ర.అ ఇందుకు తగిన ఒక ఉదా॥ నను ఇచ్చుచు ఇలా తెలిపిరి. మెత్తమునకు ఆధ్యాత్మికమును స్వీకరించేవారికి అనగా పైనుండి క్రిందికి రావడం కొరకు నిచ్చెన గలదు. కాని క్రింది నుండి పైకి వెళ్ళగోరు వారికి ఎలాంటి నిచ్చెన లేదు.

దీని ద్వారా తెలుయునది ఏమనగా ఈ మూడింటిని సాధించుకొనుటకు వేరు వేరు మార్గాలు కలవు. కాని ఒక మార్గము సంయుక్తంగా కూడ కలదు. ఆ మార్గం అల్లాహ్‌తో అనుబంధమును ఏర్పర్చుకొనుటలో గలదు. ప్రవర్తనల కొరకు ప్రయత్నించినచో ప్రవర్తనలు లభించును. ప్రపంచం కొరకు ప్రయత్నించినచో ప్రపంచం లభించును. ప్రాపంచిక ప్రగతి కూడ లభించును. కాని ప్రతి ప్రయత్నము దాని పరిధిని కల్గియుండును. ఆ పరిధిని దాటి వెళ్ళలేము. కాని ఆధ్యాత్మిక సంస్కరణ చేయువారికి సాధనాలన్నియు లభించును. సహాబాలు (ర.అ లు) ఇస్లాంను స్వీకరించుచున్నప్పుడు దూషించుటను వదిలివేయుదుము. శుభ్రతను పాటించెదము, ఇతర ప్రాపంచిక విషయాలను దృష్టియందు ఉంచుకొనెదము అని వాగ్దానము చేయలేదు. కేవలం లా ఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదు ర్రసూలుల్లాహ్ అని పఠించేవారు. దీని ద్వారా ప్రవర్తనలలో మార్పులు చోటుచేసుకున్నవి. ప్రవర్తనలలో కలిగిన మార్పుల వలన ప్రాపంచిక వ్యవహారాలు కూడ సరిదిద్దుకున్నవి. ముస్లిముల నిజాయితి ఆ కాలంలో ఒక ఉదాహరణగా పేర్కొనబడేది. వ్యాపారంలో వారి నిజాయితిని చూసి ప్రాపంచికులు ఎలాంటి అనుమానాలకు చోటు లేకుండ ముస్లిమునకు వారి వ్యాపారాలను అప్పగించేవారు. ప్రజల ఆకాంక్షకు అనుగుణమైటువంటి పరిపాలనను చూసి ప్రజలు ముస్లిములే తమ పరిపాలకులు కావలెనని కోరుకునేవారు. హ్రజత్ ఉమర్ ర.అ గారి కాలంలో ఒక సంధర్భమున రోమన్ సైనికులు అధికమవడంతో యుద్ధంలో ఆటంకములు ఏర్పడగా ముస్లిం పాలకులు యమన్‌ను వీడవలసి వచ్చినది. అట్టి పరిస్థితులలో యమన్ ప్రజలు మీకు సహాయం అందిస్తామని, మీతో కలసి పోరాడుతామని, మీరు వెళ్ళకూడదని అర్థించేవారు, ఏడ్చేవారు. వాస్తవానికి యమన్ ప్రజలు కూడ క్రైస్తవులే. రోమన్ ప్రజలు కూడ క్రైస్తవులే. అయినప్పటికి సత్ప్రవర్తన, పరిపాలన దక్షతవలన యమన్ క్రైస్తవులు వారి క్రైస్తవ పాలకులకు వ్యతిరేకంగా పోరాడుటకు, ముస్లిములకు సహాయం అందించుటకు సిద్ధపడిరి. (11వ పేజిలో)

# జుమా ప్రసంగము

హ|జ్రత్ అబూబకర్ రజి ఖలీఫా అయిన తరువాత వారు ఎదుర్కొన్న సమస్యలను గూర్చిన ప్రస్తావన కొనసాగుచున్నది. వాటిలో మొదటి సమస్యగా మనం చెప్పుకున్నది ఆం హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరణ బాధ. ముసల్మానులందరికి ఈ బాధ ఉండేది. కాని అందరి కంటే ఎక్కువ హ|జ్రత్ అబూబకర్ రజికు ఆ బాధ ఉండేది. కారణం హుజూర్ (స) బాల్య స్నేహితుడు కావడం. ఇవియే గాకుండా విధేయతతో కూడిన స్థాయి, బైఅత్ యొక్క ఆంతర్యమును వారు రజి అర్థం చేసుకున్నట్లుగా మరొకరు అర్థం చేసుకోక పోవడం.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: బల్కా మరియు దారుమ్ ప్రాంతాలను గుర్రాలతో త్రొక్కించండి. అనగా అక్కడి ప్రజలు యుద్ధం చేయుటకు సిద్ధముగా ఉన్నారు. కావున వారితో విరోచితముగా యుద్ధం చేయవలెను. బల్కా సిరియా దేశంలో ఉన్నటు వంటి ఒక ప్రాంతం పేరు. ఇది దిమిష్కస్ మరియు వాదిల్ ఖురాల మధ్యలో ఉన్నది. దారూమ్‌ను గూర్చి ఈ విధముగా వ్రాసారు. ఈజిప్ట్‌కు వెళ్ళుచున్నప్పుడు ఫలస్తీన్‌లో ఘజ్జా అనే ప్రాంతం తరువాత ఈ నగరం ఉండేది.

అల్లాహ్ తాలా ముస్లిం సమాజాన్ని కరుణించుగాకా! ముసల్మానులను కరుణించుగాకా! ముస్లిం వర్గీయులను కరుణించుగాకా!. ఈ ప్రజలు నేటి కాలపు ఇమాంను స్వీకరించినప్పుడే ఇది సాధ్యమవుతుంది. ఈ లక్ష్యం కోసమే అల్లాహ్ తాలా వారిని ఈ కాలంలో పంపించాడు. అల్లాహ్ తాలా తెలివి తేటలను ప్రసాదించుగాకా!. వీరు తమ పరిస్థితులను చక్కబెట్టుకోవడం కోసం మరియు వీరు తమ సాధనాలు మరియు పరికరాలను ఉపయోగించుకుంటూ ప్రపంచాన్ని యుద్ధం నుండి అడ్డుకొనువారు కావాలని దుఆ చేయండి. అంతేగాని స్వయముగా యుద్ధాలలో పాల్గొనకూడదు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ|జ్రత్ మిర్జా మ|స్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బిన|స్రిహిల్ అజీజ్ క్రీ.శ 11 మార్చి 2022, (11 అమాన్ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హ|జ్రత్ అబూబకర్ రజి ఖలీఫా అయిన తరువాత వారు ఎదుర్కొన్న సమస్యలను గూర్చిన ప్రస్తావన కొనసాగుచున్నది. వాటిలో మొదటి సమస్యగా మనం చెప్పుకున్నది ఆం హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరణ బాధ. ముసల్మానులందరికి ఈ బాధ ఉండేది. కాని అందరి కంటే ఎక్కువ హ|జ్రత్ అబూబకర్ రజికు ఆ బాధ ఉండేది. కారణం హుజూర్ (స) బాల్య స్నేహితుడు కావడం. ఇవియే గాకుండా విధేయతతో కూడిన స్థాయి, బైఅత్ యొక్క ఆంతర్యమును వారు రజి అర్థం చేసుకున్నట్లుగా మరొకరు అర్థం చేసుకోక పోవడం. అయినా కూడ వారు రజి ఆ సమయంలో చాలా ధైర్యాన్ని ప్రదర్శించారు. విశ్వాసాన్ని చాటి చెప్పారు. ఈ మొదటి మరియు భయంకరమైన పరిస్థితిని గూర్చి ప్రస్తావించడం జరిగింది. ఆం హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి పట్ల కల్గిన బాధతో అనుచరులందరు పిచ్చివాళ్ళుగా మారిపోయారు. అకస్మత్తుగా వచ్చినటు ఆ మృత్యు ఘడియ వలన ఎవరు కూడ తమను తాము అదుపు చేసుకోలేక పోయారు. ఆం హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వదిలి వెళ్ళిపోతారని ఎవరు కూడ ఊహించలేదు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన ఘటన ఎంత పెద్ద సమస్యను తెచ్చి పెట్టిందనగా పెద్ద పెద్ద అనుచరులు కూడ ఆ బాధ వలన అచేతనంగా మారిపోయారు. హ|జ్రత్ ఉమర్ రజి వంటి వీరుడు కూడ అభిమానం వలన పిచ్చివాడైపోయాడు. వారు ఖడ్గాన్ని చేతపట్టుకొని నిలబడ్డారు. ఆపై ఎవరైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందినట్లుగా పలికినచో నేను అతని తలను నరుకుతాను అని హెచ్చరించారు. ఇది ఎంత పెద్ద సమస్య అనగా ముసల్మానులందరు ఆం హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజముగా చనిపోయారా? లేదా? అనే అనుమానానికి గురైనారు. ఈ దైవ ప్రవక్త పట్ల వీరాభిమానం గల వారు దైవ ఏకత్వ పాఠాలను మర్చిపోయి ఆం హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందలేదు, ఎన్నడు మృతి చెందదు అనే ప్రకటించే స్థితికి చేరుకునే ప్రమాదం ఏర్పడేది. ఆ సమయంలో హ|జ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి మస్జిదే నబ్వీకి చేరుకొని అక్కడ ఉన్నటు వంటి సమూహాన్ని ఉద్దేశించి ఈ విధముగా ఉపన్యసించారు: ఓ ప్రజలారా! **మన్ కాన మిన్‌కుం యఅబుదూ ముహమ్మదన్ ఫ ఇన్న ముహమ్మదన్ ఖద్ మాత వమన్ కాన మిన్‌కుం యఅబుదుల్లాహ్ ఫ ఇన్నల్లాహ్ హయ్యును లా యమూతు** అనగా ఎవరైతే ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆరాధించేవారో వారు తెలుసుకోవలసిన విషయమేమనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారు. ఎవరైతే అల్లాహ్ తాలాను ఆరాధించేవారో వారు సంతోషించు విషయమేమనగా అల్లాహ్ సజీవంగానే ఉన్నాడు. అతనికి ఎన్నడు మరణం రాదు. ఇతరులెవ్వరు పోటి పడనంత ప్రేమాభిమానాలు వారి రజికి ఆం హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉన్నప్పటికి వారు రజి మాత్రం ముందుగా ఏకేశ్వరత్వంను గూర్చిన పాఠాన్ని బోధించారు.

మరల ఇలా తెలిపారు: **వమా ముహమ్మదున్ ఇల్లా రసూలున్ ఖద్ ఖలత్ మిన్ ఖబ్‌లిహి ర్రుసులు అఫ ఇన్ మాత అవ్ ఖుతిల అన్‌ఖలబ్‌తుం అలా అఅఖాబికుం** (ఆలే ఇమ్రాన్: 145) అనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కేవలం ఒక ప్రవక్త మాత్రమే. వారి కంటే ముందు అవతరించిన ప్రవక్తలందరు మృతి చెందారు. అలాంటప్పుడు వారు ఎందుకు మృతి చెందరు? ఒకవేళ వారు మృతి చెందినచో లేదా నిహతుడైనచో మీరు మీ కాళ్ళకు బుద్ది చెప్పి వెనుదిరుగుదురా? ఇస్లాంను వీడిపోవుదురా? ఈ విధముగా హ|జ్రత్ అబూబకర్ రజి ఎంతో ఓర్పుతో మరియు విజ్ఞతతో ఆ సమయంలో బాధతో ఉన్న అనుచరులందరి కి ధైర్యాన్నిచ్చి బాధతో అతలాకుతలం అవుతున్న, గాయపడిన అభిమానుల మనస్సుకు చికిత్సను అందించారు. మరోవైపు చలించుచున్న దైవ ఏకత్వపు నిర్మాణాన్ని సుస్థిర పరిచారు.

హ|జ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమ ఉపదేశంలో ఈవిధముగా తెలిపారు: “ ఆం హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంను గూర్చి కొందరు అనుచరుల మనస్సులో తలెత్తిన ఆలోచనలను ఒక సాధారణ బహిరంగా సమావేశంలో ఖుర్ఆన్ షరీఫ్ సూక్తులను ఆధారం చేసుకొని ఆ ఆలోచనలన్నింటిని దూరం చేశారు. వాటికి తోడుగా హ|జ్రత్ మసీహ్ జీవితంను గూర్చి అహాదీస్‌లపై పూర్తి అవగాహన లేనందున కొందరి మనస్సులో ఏర్పడునట్టి తప్పుడు ఆలోచనలను కూడ వారు నిర్వీర్యం చేశారు.

(తోహ్ఫ గోల్డవియా, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 184)

రెండవ అతి పెద్ద పని లేదా ఎదురుపడిన ఆపదను ఏ విధముగా వారు రజి చక్కదిద్దారో చూడండి. అదేమిటనగా ఖిలాఫత్ ఎన్నిక సమయంలో ముసల్మానులను ఒకే తాటిపైకి తీసుకరావడం వారిని ఐక్యత అనే దండలో అమర్చడం.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత

ఎదురుపడిన రెండవ అతి పెద్ద ఆపద ఏమిటనగా సఖీఫా బనూ సాఇదలో అన్సార్‌లు ఏకమయ్యారు. అక్కడ చూడడానికి పరిస్థితి ఎలా నెలకొన్నదనగా అన్సార్‌లు ముహాజిర్లలో ఎవరిని కూడ ఖలీఫాగా లేదా తమ నాయకుడిగా ఎన్నుకోవడానికి సుముఖముగా లేనట్లుగానే కనిపించింది. అదే విధముగా ముహాజిర్లు కూడ అన్సార్‌లలో ఎవరిని కూడ ఖలీఫాగా స్వీకరించుటకు సిద్ధముగా లేకుండిరి. ఈ విభేదాలు ఉపన్యాసాల హద్దులు దాటి ఖడ్గాలు చేతపట్టుకునే స్థాయికి చేరుకునేలా కనిపించసాగింది. ఇలాంటి సున్నితమైన సమయంలో హ|జ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు వాక్కులో అల్లాహ్ తాలా ఒక ప్రభావాన్ని సృష్టించాడు. తద్వారా ప్రత్యర్థులుగా ఉన్న వారి మనస్సులను హ|జ్రత్ అబూబకర్ రజి తమవైపు ఆకర్షించారు. ఫలితముగా చెల్లాచెదురవుతున్న మరియు విభేదస్థాయికి చేరుకున్న వారందరు మరల ప్రేమానురాగాలతో, ఐక్యమత్యంతో కలిసిపోయారు.

ఈ విషయాన్నే హ|జ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: "ఏ విధముగానైతే హ|జ్రత్ మూసా మృతి చెందిన సమయంలో బనీ ఇస్రాయీలీలు హ|జ్రత్ యూషఅ బిన్ నూన్ మాటలకు ప్రభావితులైనారో, విభేదాలన్నింటిని ప్రక్కన పెట్టారో, అందరు కలసి కట్టుగా తమ విధేయతను ఏ విధముగా ప్రదర్శించారో అదే విధమైన ఘటన హ|జ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హు కు కూడ ఎదురైనది. అందరు ఆం హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి పట్ల కన్నీరు కారుస్తూ మనస్ఫూర్తిగా హ|జ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ ను స్వీకరించారు. "

(తోహఫ గోల్డవియా, రుహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 186)

మూడవ ముఖ్యమైన విషయమేమనగా అల్లరులను అదుపు చేయడం తప్పనిసరి. హ|జ్రత్ అబూబకర్ రజి ఆ పనిని కూడ ఎంతో గొప్పగా పూర్తి చేశారు. ఆ కార్యము హ|జ్రత్ ఉసామా సైన్యంతో ముడిపడి ఉన్నది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సైన్యాన్ని సిరియా సరిహద్దులో ఉన్నటు వంటి రోమన్‌లతో యుద్ధం చేయడానికి సిద్ధం చేశారు. మోత మరియు తబూక్ యుద్ధాల తరువాత ఒకవైపు ఇస్లాం మరియు క్రైస్తవుల మధ్య కొనసాగుచున్న విభేధాలు తీవ్రస్థాయికి చేరుతున్న తరుణంలో మరొవైపు యూదుల అంతర్గత అల్లరులు ప్రారంభం కావడం వలన రోమన్‌లు అరబ్‌పై దాడులు చేయకుండా ఉంటారా? అని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఆపదను ముందుగానే గ్రహించారు.

మోత యుద్ధంలో హ|జ్రత్ జైద్ రజి, హ|జ్రత్ జాఫర్ రజి, హ|జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవా రజి ముసల్మానుల ముగ్గురు అమీర్లు ఒకరి తరువాత మరొకరు అమరులైనారు. మోత నగరం అర్దాన్‌కు తూర్పుదిశలో ఒక సారవంతమైన భూభాగంలో ఉన్నది.

(అబూబకర్ సిద్దీఖ్ అక్బర్, ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం షేక్ ముహమ్మద్ అహ్మద్ పాని పత్తి పుట 123, మక్తబ జదీద్ లాహోర్) (ఉర్దూ దాఇరా మాఅరుఫు ఇస్లామీయ, సంపుటి 21 పుట 731, మోత పదం)

మొత్తానికి దీనిని గూర్చి హ|జ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలకు హ|జ్రత్ జైద్ రజి, హ|జ్రత్ జాఫర్ రజి, హ|జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవా రజిల అమరత్వంను గూర్చి ప్రజలకు ముందుగానే తెలిపారు. తద్వారా ప్రజలలో ఎలాంటి అపోహ కల్గకూడదని భావించారు. ఆం హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలపారు: జైద్ పతాకమును తీసుకున్నాడు, అమరుడైనాడు, ఆ తరువాత జాఫర్ పతాకమును తీసుకున్నాడు, అమరుడైనాడు. ఆ తరువాత ఇబ్నే రవా పతాకమును తీసుకున్నాడు , అమరుడైనాడు. ఆ సమయంలో హుజూర్ (స) కన్నుల వెంట కన్నీరు కారుచుండెను. మరల ఇలా తెలిపారు. చివరికి అల్లాహ్ ఖడ్గాలలో నుండి ఒక ఖడ్గం అనగా ఖాలిద్ బిన్ వలీద్ పతాకమును చేత పట్టుకొనును. ఫలితముగా అల్లాహ్ తాలా వారికి శత్రువులపై విజయంను ప్రసాదించును.

(సహి బుఖారి, కితాబుల్ మనాకిబ్, బాబ్ మనాకిబ్ ఖాలిద్ బిన్ వలీద్ రజి హదీస్ 3757)

ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా ముస్లిం సైన్యాన్ని తీసుకొని తబూక్ వైపు ప్రయాణించారు. కాని శత్రువులు మైదానాలకు చేరుకొని ముసల్మానులతో బహిరంగముగా పోరాడే ధైర్యం లేక పోవడం వలన సిరియా దేశపు నగరాలలో తలదాచుకొని ముసల్మానుల ప్రత్యక్ష దాడుల నుండి తమను తాము కాపాడుకోవడమే సబబు అని భావించారు. ఈ యుద్ధాలలో ముసల్మానులకు భిన్నముగా రోమన్‌లు చాలా భయంకరమైన పన్నాగాలను రచించుకున్నారు. ఆ క్రమంలోనే వారు అరబ్ సరిహద్దులోకి చొచ్చుక రావడానికి ఏర్పాట్లు చేసుకోసాగారు. ఈ కారణం చేతనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉసామాను వారి కంటే ముందుగానే సిరియా వైపు వెళ్ళి యుద్ధం చేయుటకు ఆదేశించారు.

(అబూబకర్ సిద్దీఖ్ అక్బర్, ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం షేక్ ముహమ్మద్ అహ్మద్ పానిపత్ పుట 124, మక్తబ జదీద్ లాహోర్)

మరొక ఉద్దేశమేమనగా మోతలో అమరులైన వారి తరుపున ప్రతీకారం తీర్చుకోవడం కూడ ఈ యుద్ధ లక్ష్యముండెను. ఉసామా సైన్య ఏర్పాట్లు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందడానికి రెండు రోజుల ముందు అనగా శనివారం పూర్తిగావించబడ్డాయి. ఇందుకు ప్రణాళికలు హుజూర్ (స) అనారోగ్యమునకు గురి కావడానికి ముందే సిద్ధం చేశారు. హుజూర్ (స) సఫర్ మాసపు చివరిలో రోమన్‌లతో యుద్ధం చేయాలని నిశ్చయించారు. హ|జ్రత్ ఉసామా రజిను పిలిపించి ఇలా అన్నారు. నీ తండ్రి అమరుడైన ప్రాంతం వైపు వెళ్ళుటకు సిద్ధం కమ్ము. వారిని గుర్రాలతో త్రొక్కించుము. నేను ఈ సైన్యానికి నిన్నే సేనాధిపతిగా నియమిస్తున్నాను.

(ఫతహుల్ బారి, లి ఇబ్నే హజర్, సంపుటి 8, పుట 192, ఖదీమి కుతుబ్ ఖాన ముఖాబిల్ ఆరామ్ బాగ్ కరాచి)

మరొక కథనములో ఈ విధముగా గలదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: బల్కా మరియు దారుమ్ ప్రాంతాలను గుర్రాలతో త్రొక్కించండి. అనగా అక్కడి ప్రజలు యుద్ధం చేయుటకు సిద్ధముగా ఉన్నారు. కావున వారితో విరోచితముగా యుద్ధం చేయవలెను. బల్కా సిరియా దేశంలో ఉన్నటు వంటి ఒక ప్రాంతం పేరు. ఇది దిమిష్క్ మరియు వాదిల్ ఖురాల మధ్యలో ఉన్నది. దారూమ్‌ను గూర్చి ఈ విధముగా వ్రాసారు. ఈజిప్టుకు వెళ్ళుచున్నప్పుడు ఫలస్తీన్‌లో ఘజ్జా అనే ప్రాంతం తరువాత ఈ నగరం ఉండేది.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 224, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ 2012)(ముఅజముల్ బల్దాన్ సంపుటి 1, పుట 579, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ ) ( ఫ్రాంగ్ సీరత్ పుట 119, జవార్ అకాడమి పబ్లికేషన్స్ కరాచి 2003)

మొత్తానికి సిరియా దేశంవైపు సైన్యాన్ని పంపిస్తూ వారు ఇలా తెలిపారు: ఉదయం వేళ ఉబ్నా ప్రజలపై దాడి చేయండి. ఉబ్నా కూడ సిరియా దేశంలోని బ్కా నగరానికి ప్రక్కన ఉన్నటు వంటి ఒక గ్రామం. వేగంగా ప్రయాణించండి. వారికి సమాచారం అందకముందే మీరు అక్కడికి చేరుకోండి. ఒకవేళ అల్లాహ్ తాలా మీకు విజయాన్ని అందించినచో అక్కడ కొన్ని రోజులే బస చేయండి. దారి చూపేవారిని మీ వెంట తీసుకవెళ్ళండి. గూడాచారులను, రహస్య సమాచారంను సేకరులను మీ కంటే ముందుగా ఆయా ప్రాంతాలకు పంపించండి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ స్వహస్తాలతో హ|జ్రత్ ఉసామా రజికు ఒక పతాకంను అందించారు. ఆపై ఇలా అన్నారు. అల్లాహ్ పేరుతో అతని మార్గంలో జిహాద్ చేయండి. అల్లాహ్‌ను తిరస్కరించువారితో యుద్ధం చేయండి. హ|జ్రత్ ఉసామా రజి దానిని అనగా ఆం హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అందించిన పతాకమును తీసుకొని హ|జ్రత్ బురైదహ్ బిన్ హుసైబ్‌కు అప్పగించారు. ఆపై జుర్ఫ్ ప్రాంతంలో సైన్యాన్ని ఏకం చేశారు. మదీనా నుండి ఉత్తర దిశలో మూడు మైళ్ళ దూరంలో ఈ జుర్ఫ్ ప్రాంతం ఉన్నది. మొత్తానికి ముహాజిర్లు మరియు అన్సార్‌లకు చెందిన ప్రముఖులందరిని ఎవరికి కూడ మినహాయింపు ఇవ్వకుండా యుద్ధంలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. వారిలో హ|జ్రత్ అబూబకర్ రజి, హ|జ్రత్ ఉమర్ రజి, హ|జ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి, హ|జ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి, హ|జ్రత్ సయీద్ బిన్ జైద్ రజి, హ|జ్రత్ ఖతాదహ్ బిన్ నుఅమాన్ రజి,

హజ్రత్ సలామ బిన్ అస్లం రజియల్లాహ్ అన్‌హు మొ॥ వారందరు పాల్గొన్నారు. కొందరు మాత్రం ఈ యువకుడిని ప్రారంభపు ముహాజిర్లపై అమీర్‌గా నియమించారు ఏమిటి? అని చర్చించుకో సాగారు. ఈ విషయం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలియగా హుజూర్ (స) చాలా కోపగించుకున్నారు. ఆసమయంలో హుజూర్ (స) ఒక రుమాల్‌ను తమ తలకు చుట్టుకున్నారు, ఆపై ఒక దుప్పటిని తమపై కప్పుకొని ఉన్నారు. హుజూర్ (స) మెంబర్‌పై నిలబడి అల్లాహ్‌ను స్తుతించారు. ఆపై ఇలా అన్నారు: ఓ ప్రజలారా! మీలో కొందరు ఉసామాను అమీర్‌గా నియమించిన విషయంను గూర్చి చర్చించుకుంటున్నట్లుగా నాకు తెలిసింది. ఉసామాను అమీర్‌గా నియమించినందున ఇప్పుడు మీరు అభ్యంతరం వ్యక్తపర్చినట్లుగానే గతంలో కూడ మీరు వీరి తండ్రిని అమీర్‌గా నియమించినప్పుడు అభ్యంతరం వ్యక్తపరిచారు. దేవుని ప్రమాణం! అతడు అమీర్‌గా నియమించబడుటకు అర్హుడు. అతని తరువాత అతని కుమారుడు కూడ అమీర్‌గా నియమించబడుటకు అర్హుడే. నాకు అందరి కన్న ఎక్కువ ఇష్టమైన వారిలో వారు కూడ ఉన్నారు. నిజానికి వీరు ఇరువురు ఎంత గొప్పవారనగా అన్ని శ్రేష్టతలు, అన్ని సత్కార్యములకు వీరు అర్హులే.

కావున ఉసామా విషయంలో మీరు సదుద్దేశంను కల్గియుండండి. ఎందుకనగా వీరు మీ కంటే గొప్పవారిలో ఒకరు. అది 10 రబిఉల్ అవ్వల్ శనివారం రోజు. అనగా ఆং హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందుటకు రెండు రోజుల ముందటి రోజు. హజ్రత్ ఉసామా రజి తో పాటు యుద్ధం పాల్గొనుటకు బయలుదేరిన ముసల్మానులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వీడ్కోలు పలికి జుర్ఫ్ ప్రాంతంలో ఉన్న సైన్యంలో చేరిపోయారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆరోగ్యం విషమించసాగింది. అయినా కూడ హుజూర్ (స) ఉసామా సైన్యాన్ని పంపించండి అని ఆదేశించారు. ఆదివారం రోజున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమించినది. హజ్రత్ ఉసామా రజి సైన్యం నుండి వచ్చేసరికి హుజూర్ (స) అపస్మారక స్థితిలో ఉన్నారు. ఆ రోజు ప్రజలు హుజూర్ (స) ఔషదాన్ని త్రాపించారు. హజ్రత్ ఉసామా రజి తల వంచి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ముద్దుపెట్టారు. హుజూర్ స మాట్లాడలేక పోతున్నారు. కాని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ రెండు చేతులను ఆకాశం వైపు ఎత్తి ఉసామా తలపై పెట్టారు. హజ్రత్ ఉసామా రజి ఇలా అన్నారు. హుజూర్ (స) నా కోసం దుఆ చేస్తున్నారని నేను అర్థం చేసుకున్నాను. ఆ తరువాత హజ్రత్ ఉసామా రజి మరల సైన్యం వద్దకు చేరుకున్నారు. హజ్రత్ ఉసామా రజి మరల సోమవారం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను పరామర్శించుటకు వచ్చారు. అప్పటికి హుజూర్ (స) కొంత ఉపశమనం పొందారు. అప్పుడు హుజూర్ (స) ఉసామాతో అల్లాహ్ శుభమును చేకూర్చుగాకా! నీవు బయలుదేరుము అని ఆదేశించారు.

హజ్రత్ ఉసామా రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి అనుమతి తీసుకొని సైన్యం వద్దకు బయలు దేరినారు. ఆపై సైన్యాన్ని ముందుకు వెళ్ళమని ఆదేశించారు. వారు రజి జుర్ఫ్ ప్రాంతం నుండి బయలు దేరుటకు సిద్ధమవుచున్న తరుణంలో వారి తల్లి హజ్రత్ ఉమ్మే అయిమన్ రజి నుండి ఒక వ్యక్తి బహుశా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చివరి క్షణాలలో ఉన్నట్లు ఉన్నారు అనే సందేశాన్ని తీసుకవచ్చాడు. అందుకని హజ్రత్ ఉసామా రజి మరల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకున్నారు. హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ అబూఉబైదహ్ రజి కూడ వారితో ఉన్నారు. హుజూర్ (స)' ప్రాణాలు పోవుచుండెను. అలా రబీఉల్ అవ్వల్ 12వ తేది సోమవారంన మధ్యాహ్నం తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారు. అందువలన ఇస్లామీయ సైన్యం జుర్ఫ్ ప్రాంతం నుండి మదీనాకు చేరుకున్నది. హజ్రత్ బురైదహ్ బిన్ హుసైబ్ రజి హజ్రత్ ఉసామా రజి పతాకమును తీసుకవచ్చారు. దానిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గుమ్మం ముందు నాటినారు. మరొక కథనము మేరకు హజ్రత్ ఉసామా రజి సైన్యం జీ ఖుషుబ్ ప్రాంతానికి చేరుకున్న తరుణంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందినట్లు గలదు. ఈ జీ ఖుషుబ్ ప్రాంతం మదీనా నుండి సిరియాకు వెళ్ళు దారిలో ఉన్నటు వంటి ఒక లోతట్టు ప్రాంతం. మొత్తానికి హజ్రత్ అబూబకర్ రజి బైఅత్ చేశారు. హజ్రత్ అబూబకర్ రజి యల్లాహ్ తాలా అన్‌హు హజ్రత్ బరైదహ్ బిన్ హుసైబ్ రజితో పతాకమును తీసుకొని ఉసామా ఇంటికి వెళ్ళుము, ఆ తరువాత అక్కడి నుండి మీ లక్ష్యాని కోసం బయలుదేరండి అని అదేశించారు. కావున హజ్రత్ బురైదహ్ రజి పతాకమును తీసుకొని సైన్యం ముందు వరుసలో నిలబడి ఉన్నారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 2, పుట 146-147, దారుల్ కితాబుల్ బెహ్‌రూత్ 1990)(అల్ బిదాయత్ వన్నినిహాయతు సంపుటి 3, భాగం 6, పుట 302, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (ముఅజముల్ బల్దాన్, సంపుటి 1 సేట 101, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ ) ( ప్రాంగ్ సీరత్ పుట 114, 87 జవారా అకాడమీ, పబ్లీషర్ కరాచి 2003)

ఆ సైన్యంలో 3వేల మంది సైనికులు ఉన్నట్లుగా పేర్కొనడం జరుగుతుంది.

(షరఅ జర్కాని అలల్ మవాహిబ్ లిద్దునియా సంపుటి 4,. పుట155, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1996)

మరొక కథనము ప్రకారం హజ్రత్ ఉసామా బిన్ జైద్ రజికు 700ల మంది సైనికులతో సిరియా వైపు పంపించినారని గలదు. కథనములో ఈ విధముగా గలదు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన రెండవ రోజు హజ్రత్ అబూబకర్ రజి ఇలా ప్రకటించారు. ఉసామా సైన్యం బయలు దేరుటకు సిద్ధముగా ఉన్నది. కావున ఉసామా సైన్యానికి చెందిన ఏ ఒక్కరు కూడ మదీనాలో ఉండడానికి వీలులేదు. కావున అందరు జుర్ఫ్ ప్రాంతంలోని సైన్యంలో కలిసి పోయారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత సాధారణ మరియు ప్రముఖ తెగల వారందరు ధర్మభ్రష్టత్వాన్ని ఎంచుకోసాగారు. వారి దాంబికత్వం కూడ బయట పడింది. ఆ సమయంలో యూదులు మరియు క్రైస్తవులు తమ తలలను ఎగరవేసుకుంటూ చూడడం ప్రారంభించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి మరియు ముసల్మానుల తక్కువ సంఖ్య మరియు శత్రువుల అధిక సంఖ్య కారణంగా పరిస్థితులు వర్షాకాలంలో ఇసుకలో ఉండే గొర్రెల పరిస్థితిగా మారింది. అనగా నిస్సహాయులుగా, నిరాధారులుగా మిగిలిపోయారు. ఆ స్థితిలో ప్రజలు అబూబకర్ రజితో ఇలా అన్నారు. ఈ ప్రజలు ఉసామా రజి సైన్యాన్నే ముసల్మానుల సైన్యంగా భావించసాగారు. కావున వారు ఇలా అన్నారు. మీరు రజి పరిస్థితులనే చూస్తూనే ఉన్నారు. అరబ్‌లు మీ పట్ల వ్యతిరేకతను చూపుతున్నారు. కావున ముసల్మానుల ఈ సైన్యాన్ని అనగా ఉసామా రజి సైన్యాన్ని మన నుండి దూరంగా పంపించడం సమంజసం కాదుకదా! అని విన్నవించుకున్నారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఇలా తెలిపారు: నా ప్రాణాలు గుప్పట్లో ఉన్నటు వంటి దేవుని ప్రమాణం! ఒకవేళ రాబంధువులు నాన్ను పీక్కొని తింటాయని నాకు నమ్మకం కల్గినా కూడ నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పంపించాలని నిర్ణయించుకున్న ఉసామా సైన్యాన్ని అడ్డుకోలేను అని సమాధానం ఇచ్చారు.

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అబూబకర్ రజి ఇలా తెలిపారు: అతడు గాకుండా మరోక ఆరాధ్యం లేని ఆ దైవ సాక్షిగా తెల్పుచున్నాను! ఒకవేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్ర సతీమణుల కాళ్ళను కుక్కలు లాక్కొని వెళ్ళినా కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాగనంపుటకు సిద్ధం చేసిన సైన్యాన్ని నేను తిరిగి రప్పించలేను , రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కట్టిన పతాకమును నేను విప్పలేను అని అన్నారు.

(అఎ బదాయతు వన్నిహాయతు, సంపుటి 3, భాగం 6, పుట 302, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001)( తారీఖే తిబ్రీ, సంపుటి 2, పుట 244, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012) ( అల్ కామిల్ ఫి త్తారిఖ్, సంపుటి 2. పుట 199, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2006)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ ఘటనను గూర్చి ఈ విధముగా తెల్పినారు: " రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందగానే

అరబ్‌లోని అనేక తెగలవారు ధర్మభ్రష్టత్వాన్ని ఎంచుకోసాగారు. హజ్రత్ ఉమర్ రజి మరియు హజ్రత్ అలీ రజి వంటి ధైర్యవంతులైన అనుచరులుకూడ ఈ విపత్కర పరిస్థితులను చూసి ఆందోళన చెందసాగారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చివరి రోజులలో ఒక సైన్యాన్ని రోమన్ ప్రాంతాల వైపు పంపించడానికి సిద్ధం చేశారు. ఆ సైన్యానికి హజ్రత్ ఉసామా రజిను నాయకుడిగా నియమించారు. ఈ సైన్యం ఇంకా బయలు దేరక ముందే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారు. హుజూర్ (స) మృతి చెందిన తరువాత అరబ్‌కు చెందిన అనేక తెగల వారు ధర్మభ్రష్టత్వాన్ని ఎంచుకోసాగారు. కావున అనుచరులు ఈ విధముగా ఆలోచించారు. ఇలాంటి విపత్కర సమయంలో ఉసామా రజి సైన్యాన్ని కూడ ఇప్పుడు రోమన్ రాజ్యాల వైపు పంపించినచో మదీనాలో కేవలం వృద్దులు, పిల్లలు, మహిళలు మాత్రమే ఉంటారు. అలాగైనచో మదీనాకు ఎలాంటి రక్షణ ఉండదు. కావున అనుచరులందరు ఒక నిర్ణయానికి వచ్చి ప్రముఖ అనుచరుల ఒక బృందాన్ని హజ్రత్ అబూబకర్ రజి సన్నిధికి పంపించి ఈ విపత్కర పరిస్థితులు దూరమయ్యేంత వరకు ఈ సైన్యాన్ని అడ్డుకోండి అని విన్నవించుకోవాలనుకున్నారు. ఈ క్రమంలోనే హజ్రత్ ఉమర్ రజి మరియు ఇతర గొప్ప గొప్ప అనుచరులను వారి సన్నిధికి చేరుకొని ఆ అభ్యర్థనను విన్నవించారు. ఆ అభ్యర్థనను వినగానే హజ్రత్ అబూబకర్ రజి చాలా కోపానికి గురై వచ్చిన బృందానికి ఈ విధముగా సమాధానం ఇచ్చారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత అబుల్ ఖుహాఫ కుమారుడు అన్నిటి కన్న ముందు ఏ సైన్యాన్ని అయితే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పంపించాలని ఆదేశించారో ఆ సైన్నాన్ని అడ్డుకోవాలా?.

మరల వారు రజి ఇలా అన్నారు: దేవుని ప్రమాణం! ఒకవేళ శత్రువుల సైన్యం మదీనాలోకి చేరినను, కుక్కలు ముసల్మాను మహిళల శవాలను లాక్కుపోతున్నను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాగనంపాలని నిర్ణయించుకున్న సైన్యాన్ని నేను ఎట్టి పరిస్థితులలోను అడ్డుకోలేను. ఈ ధైర్యం, ఈ వీరత్వం హజ్రత్ అబూబకర్ రజి లో ఎందువలన కల్గిందనగా అల్లాహ్ తాలా తెల్పుచున్నాడు. ముహమ్మదున్ ర్రసూలుల్లాహి వల్లజీన మాఅహు అషిద్దాఉ అలల్ కుఫ్ఫారి ఏ విధముగానైతే విద్యుత్ తీగకు సాధారణ తీగను కల్పినచో అందులో కూడ శక్తివంతమైన విద్యుత్తు ప్రసరణ జరుగుతుందో అదే విధముగా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అనుబంధాన్ని పెంచుకున్నందున హుజూర్ (స)ను విశ్వసించు వారు కూడ అషిద్దావు అలల్ కుఫ్ఫారికి అనుగుణముగా మార్పు చెందుతారు.

(సేరే రూహాని, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 22, పుట 593-594)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉసామా సైన్యం బయలు దేరు విషయాన్ని తమ రచన సిర్రుల్ ఖిలాఫలో ఈ విధముగా పేర్కొన్నారు: ఇబ్నే అసీర్ తమ చారిత్రక పుస్తకంలో ఈ విధముగా వ్రాసారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత హుజూర్ (స) పరమపదించిన విషయం మక్కా ప్రజలకు మరియు అక్కడి గవర్నర్ అత్తాబ్ బిన్ అసీద్ కు తెలిసింది. అత్తాబ్ దాక్కున్నాడు. మక్కా కంపించసాగింది. మక్కా ప్రజలు కూడ ధర్మభ్రష్టతను అనుసరించే అవకాశాలు కూడ కనిపించసాగెను. మరల ఇలా వ్రాసారు: కొందరు అరబ్‌లు ధర్మబ్రష్టత్వాన్ని ఎంచుకున్నారు. ప్రతి తెగకు చెందిన సాధారణ ప్రజలు, ప్రముఖులు దాంబికత్వమును కపటమును బహిర్గతం చేయసాగారు. యూదులు, క్రైస్తవులు తమ తలలను ఎగరవేసి చూడడం ప్రారంభించారు. ముసల్మానులు తమ ప్రవక్త మృతి పట్ల, తక్కువ సంఖ్య వలన, శత్రువులు అధికముగా ఉండడం వలన పరిస్థితులు వర్షపు రాత్రి మేకలు, గొర్రెలను పోలినట్లుగా మారిపోయాయి. అందువలన కొందరు ప్రజలు ఉసామా సైన్యాన్నే ఇస్లామీయ సైన్యంగా భావించసాగారు. అందుకే హజ్రత్ అబూబకర్ రజితో మీరు ప్రస్తుత పరిస్థితులను చూస్తున్నారు. అరబ్‌లు మిమ్ములను వ్యతిరేకిస్తున్నారు. కావున ముసల్మానుల ఈ సమూహాన్ని మన నుండి వేరు చేయకండి అని అభ్యర్థించారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు: ఎవరి చేతిలో నా ప్రాణాలు ఉన్నాయో ఆ దేవుని ప్రమాణం! రాబంధువులు నన్ను పీక్కొని తింటాయని నాకు తెలిసిన కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాగనంపాలని నిర్ణయించిన ఉసామా సైన్యాన్ని నేను తప్పకుండా సాగనంపుతాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన తీర్మాణాన్ని నేను ఎన్నడు రద్దుచేయను అని అన్నారు.

(సిర్రుల్ ఖిలాఫా ఉర్దూ అనువాదం, పుట 188-189, అనుబంధం, ప్రచురణ నజారత్ ఇషాఅత్ రబ్వా)

మొత్తానికి వారు రజి ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశంను అదే విధముగా స్థిరపరిచారు, మరియు కొనసాగించారు. మరియు ఏ అనుచరులు ఉసామా రజి సైన్యంలో పాల్గొన్నారో వారందరిని మరల సైన్యంలో చేరమని ఆదేశించారు. వారు రజి ఇలా తెలిపారు. గతంలో ఉసామా రజి సైన్యంలో చేరిన ప్రతి ఒక్క వ్యక్తి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని చేర్చినందున ఎవరు కూడ మదీనాలో ఉండకూడదు. మదీనాలో ఉండడానికి నేను ఎవరికి అనుమతించను . వారు కాలిన నడకన వెళ్ళవలసి వచ్చినా కూడ తప్పకుండా వెళ్ళవలెను. అంతేగాని ఒక్కరు కూడ మదీనాలో ఉండకూడదు.

(షరఅ జర్కాని అలల్ మవాహిబ్ లిద్దునియా సంపుటి 4, పుట 155, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1996)

మొత్తానికి మరొక సారి సైన్యం సిద్దమైనది. కొందరు అనుచరులు పరిస్థితులు సున్నితముగా ఉన్నందున ఈ సైన్యాన్ని పంపకుండా ఉండడమే మంచిదని మరల సలహాలు ఇచ్చారు. ఒక కథనములో ఈ విధముగా ఉన్నది. హజ్రత్ ఉసామా రజి హజ్రత్ ఉమర్ రజితో ఇలా అన్నారు. మీరు హజ్రత్ అబూబకర్ రజి వద్దకు చేరుకొని ఈ సైన్యాన్ని పంపకుండా ఆపమని చెప్పండి అని అన్నారు. తద్వారా ధర్మ భ్రష్టులకు వ్యతిరేకముగా మరియు ఖలీఫతుర్రసూలు మరియు రసూలుల్లాహ్ కుటుంబీకులను, ముసల్మానులను అన్యారాధుల దాడుల నుండి కాపాడవచ్చును. హజ్రత్ ఉసామా రజి సైన్యంలో చేరిన కొందరు అనుచరులు హజ్రత్ ఉమర్ రజితో ఇలా అన్నారు. ఖలీఫతుర్రసూల్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ అజి ఒకవేళ సైన్యాన్ని పంపాలని నిశ్చయించుకున్నచో వారికి మా ఈ సందేశాన్ని అనగా వయస్సులో పెద్ద వ్యక్తిని సైన్యానికి నాయకుడిగా నియమించి పంపించండి అని విన్నవించండి. హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ ఉసామా రజి తెల్పినందున హజ్రత్ అబూబకర్ రజి వద్దకు చేరుకొని హజ్రత్ ఉసామా రజి తెల్పిన విషయాన్ని వివరించారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు: ఒకవేళ కుక్కలు మరియు నక్కలునన్ను కొరుక్కొని తిన్నా కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించినట్లుగానే నేను ఈ వ్యవహారంలో నడుచుంటాను. అంతేగాని నేను ఈ విషయంలో ఎలాంటి మార్పును చేయను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన తీర్మాణమే కొనసాగును. ఒకవేళ ఈ నగరంలో నేను కాకుండా ఎవ్వరు మిగలకపోయినా కూడ ఈ తీర్మాణాన్ని ఆచరించదెను. మరల హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. అన్సార్‌లు ఉసామా రజి కంటే పెద్ద వయస్సు వారిని అమీర్‌గా నియమించమని కోరుతున్నారు. అందుకు సమాధానంగా కూర్చున్నటు వంటి హజ్రత్ అబూబకర్ రజి లేచి నిలబడి, హజ్రత్ ఉమర్ రజి గడ్డాన్ని పట్టుకొని ఇలా అన్నారు. ఓ ఇబ్నే ఖత్తాబ్ ! మీ తల్లి నిన్ను పోగోట్టుకొనుగాకా!. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా వారిని అమీర్‌గా నియమించారు. అలాంటిది వారిని అమీర్ నుండి తీసివేయమని మీరు నన్ను కోరుతున్నారా? .

(అల్ కామిల్ ఫి త్తారీఖ్, సంపుటి 2, పుట 199-200, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2006)

హజ్రత్ ఉమర్ రజి ప్రజల వద్దకు తిరిగి చేరుకున్నారు. హజ్రత్ అబూబకర్ రజి ఏమి అన్నారు? అని ప్రజలు ఉమర్ రజిను ప్రశ్నించారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు: మీరు వెళ్ళండి!. మీ తల్లులు మిమ్ములను పోగోట్టుకొనును గాకా!. అనగా వారిని మందలించారు. అయిష్టతను ప్రదర్శించారు. మీ వల్లన నేడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఖలీఫా వైపు నుండి నాకు ఎలాంటి లాభం కలుగలేదు.

(తారీఖే తిబ్రి, లి అబీ జాఫర్ ముహమ్మద్ బిన్ జరీర్ తిబ్రి, సంపుటి 2, పుట 246, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)(సీరతుల్ హల్బియతు సంపుటి 3, పుట 293, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002) అనగా వారు నా మాటను తప్పుగా భావించారు.

హజ్రత్ అబూబకర్ రజి ఆదేశానుసారం ఉసామా రజి సైన్యం జుర్ఫ్ ప్రాంతంలో ఏకమైనప్పుడు హజ్రత్ అబూబకర్ రజి అక్కడికి స్వయముగా చేరుకున్నారు. వారు రజి స్వయముగా సైన్యాన్ని పరిశీలించారు. క్రమబద్ధీకరించారు.

సైన్యం బయలు దేరుతున్న సమయంలో కనిపించిన ఒక దృశ్యము ఆశ్చర్యమును కల్గించింది. ఆ సమయంలో హజ్రత్ ఉసామా రజి స్వారిచేస్తున్నారు. అందుకు భిన్నముగా హజ్రత్ అబూబకర్ రజి కాలినడక నడుస్తున్నారు. హజ్రత్ ఉసామా రజి ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఖలీఫా! మీరు స్వారి అయినా చేయండి. లేదా నేను అయినా క్రిందికి దిగి నడుస్తాను . అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. దేవుని ప్రమాణం! నీవు క్రిందికి దిగవద్దు, నేను స్వారి చేయవద్దు. నేను నా రెండు కాళ్ళతో దేవుని మార్గంలో కొంత సేపు మట్టిలో నేను నడవకూడదా?. ఎందుకనగా యుద్ధంలో పాల్గొనే వారు ఎప్పుడైన ఒక అడుగు వేసిన కూడ అతనికి అందుకు ప్రతిఫలంగా 700ల సత్కార్యముల పుణ్యఫలములు లిఖించబడుతాయి. అతని 700 స్థాయిలను పెంచడం జరుగుతుంది. అతని 700ల చెడులు క్షమించడుతాయి.

(కామీలు ఫిత్తారీఖు, సంపుటి 2, పుట 200, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2006)

మరల హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఉసామా రజితో ఇలా అన్నారు. ఒకవేళ మీరు ఉత్తమముగా భావించినచో హజ్రత్ ఉమర్‌రజిను నా పనులలో సహాయం అందించుటకు నాతో ఉండడానికి అనుమతించగలరా? అని అడిగారు. అందుకు హజ్రత్ ఉసామా రజి అనుమతించారు.

(తారీఖే తిబ్రీ లిఅబీ జాఫర్ ముహమ్మద్ బిన్ జరీర్ తిబ్రి, సంపుటి 2, పుట 246, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)

ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ ఉసామా రజిను ఎన్నడు కలిసినా కూడ, వారు ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత కూడ ఉసామా రజిను ఉద్దేశించి అస్సలాము అలైక అయ్యుహల్ అమీర్ అని అనేవారు. హజ్రత్ ఉమర్ రజి సైన్యంలో ఒకరుగా ఉండేవారు కావున ఆ సమయంలో వారికి అమీర్‌గా ఉసామా రజి కొనసాగినందున హజ్రత్ ఉమర్ రజి ఓ అమీర్ ! అస్సలాము అలైకుం అని అనేవారు. అందుకు హజ్రత్ ఉసామా రజి ఘఫరల్లాహు లక యా అమీరల్ మోమినీన్ అని సమాధానం ఇచ్చేవారు. అనగా ఓ అమీరుల్ మోమినీన్ ! అల్లాహ్ తాలా మిమ్ములను క్షమించుగాకా!.

(సీరతుల్ హల్బియతు, సంపుటి 3, పుట 294, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)

మొత్తానికి తరువాత ఇలా వ్రాసి ఉన్నది. చివరిలో హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి సైన్యాన్ని ఉద్దేశించి ఇలా ప్రసంగించారు. నేను మీకు 10 విషయాలను గూర్చి తెల్పుచున్నాను. మీరు నమ్మకద్రోహం చేయకూడదు, యుద్ధ సంపదను దొంగిలించకూడదు, వాగ్దాన భంగం చేయకూడదు, ముస్ల అనగా ఏ మృతదేహపు ముక్కు, చెవులను కోయకూడదు, కన్నులను బయటికి తీయకూడదు, ముఖాన్ని చెడు రూపంగా మార్చకూడదు. చిన్న పిల్లలను హత్య చేయకూడదు, వృద్ధులను, మహిళలను, ఖర్జూరపు తోటలను నరకకూడదు, వాటిని కాల్చకూడదు. ఫలములను ఇచ్చు వృక్షాలను నరికి వేయకూడదు. మీరు తినడానికి కాకుండా మరేవిధముగా కూడ గొర్రెలను, ఒంటెలను, ఆవులను వధించకూడదు. తమను తాము చర్చిలకు అంకితం చేసుకున్న కొందరు వ్యక్తుల వద్ద నుండి అనగా క్రైస్తవ ఫాద్రీల వద్ద నుండి మీరు ప్రయాణిస్తారు. కావున వారిని మీరు ఏమి అనకూడదు. వారిని వారిలాగే వదిలిపెట్టండి. వారు ఎంత మంది ఉన్నాకూడ వారిని ఏమి అనకూడదు. వివిధ రకాల భోజనాలను మీకు వడ్డించే వారిని కూడ మీరు కలుస్తారు. మీరు ఆ భోజనాన్ని తినేటప్పుడు అల్లాహ్ పేరును ఉచ్చరించండి. అంతేగాని వారు భోజనానికి పిలిచినప్పుడు వారి భోజనం నిషేధితమని మీరు తినకుండా తిరస్కరించకూడదు. బిస్మిల్లాహ్ పఠించి భుజించండి. తల మధ్యలో వెంట్రుకలు తీసుకొని చుట్టూ వెంట్రుకలు పెంచుకున్న కొందరు వ్యక్తులు మీకు కనిపిస్తారు. మీరు వారికి మీ ఖడ్గాల ద్వారా బుద్ధి చెప్పండి. ఇలాంటి వారు వీరిని గూర్చి అనేక విభిన్న కథనాలు గలవు. వీరు క్రైస్తవులకు చెందిన ఒక వర్గీయులు, వీరు ఫాద్రీలు కారు. కాని క్రైస్తవ మత పెద్దలుగా పిలువబడుతారు. వారు ముసల్మానులకు వ్యతిరేకముగా యుద్ధం కోసం వారి ప్రజలను రెచ్చగొట్టేవారు. యుద్ధంలో పాల్గొనేవారు. అందుకే వారు రజి ఇలా అన్నారు. చర్చిలలో ఉండే ఫాద్రీలను మీరు ఏమి చేయకూడదు, వారితో యుద్ధం చేయకూడదు. కాని ఇలాంటి వారితో, వీరిని అనుసరించేవారితో మాత్రం తప్పకుండా యుద్ధం చేయండి. ఎందుకనగా వీరు యుద్ధం చేస్తారు, పైగా యుద్ధం కోసం ప్రోత్సహిస్తుంటారు. మరల ఇలా అన్నారు. అల్లాహ్ పేరును స్మరించుకుంటూ బయలు దేరండి. అల్లాహ్ తాలా మిమ్ములను అన్నిరకాల గాయాల నుండి, అన్ని రకాల జబ్బుల నుండి తావూన్ నుండి కాపాడును.

(తారీఖే తిబ్రి, లి ఇబ్నే జాఫర్ ముహమ్మద్ బిన్ జరీర్ తిబ్రి, సంపుటి 2, పుట 246, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)

మరల హజ్రత్ అబూబకర్ రజి ఉసామా రజితో ఇలా అన్నారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చిన ఆదేశాలన్నింటిని తప్పకుండా పూర్తి చేయండి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలను అనుసరించడంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని చూపకూడదు.

(తారీఖే తిబ్రి, లి ఇబ్నే జాఫర్ ముహమ్మద్ బిన్ జరీర్ తిబ్రీ, సంపుటి 2, పుట 246, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)

ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఉమర్ రజితో కలిసి మదీనాకు చేరుకున్నారు.

(సీరత్ సయ్యదినా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి అనువాదం, రచయిత ఉమర్ అబూన్నసర్ పుట 561)

హజ్రత్ అబూబకర్ రజిఉసామా బిన్ జైద్ సైన్యాన్ని రబీఉల్ అవ్వల్ 11వ హిజ్రి సంవత్సరంలో సాగనంపారు.

(అల్ హిదాయతు వన్నిహాయతు, సంపుటి 3, భాగం 6, పుట 302, హిజ్రి 11వ సంవత్సరం, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001)

మరొక కథనము ప్రకారంవారిని హిజ్రి 11వ సంవత్సరం రబీఉస్సాని 1వ తేదిన పంపినట్లు గలదు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 2, పుట 147, సిరియా ఉసామా బిన్ జైద్ రజి ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

హజ్రత్ ఉసామా రజి 20 రోజుల ప్రయాణం చేసి ఉబ్నా ప్రజల వద్దకు చేరుకున్నారు. వారిపై ఒక్కసారిగా దాడి చేశారు. ఆ సమయంలో ముసల్మానుల నినాదం యా మన్సూరు అమిత్ అనగా ఓ మన్సూర్ చంపేయి. అనగా పోరాడుటకు వచ్చిన ప్రతి ఒక్కరిని చంపేయి. వారి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని హత్య చేశారు. లొంగిపోయినా వారిని ఖైదీలుగా పట్టుకున్నారు. హజ్రత్ ఉసామా రజి వారి యుద్ధ మైదానంలో తమ గుర్రాలతో సైనిక కవాతు చేయించారు. ఆ రోజు లభించిన యుద్ధ సంపదను వారు ఏకం చేశారు. హజ్రత్ ఉసామా రజి తన తండ్రి గుర్రమైన సబ్‌హాపై స్వారి చేశారు. వారు రజి దాడి చేసి తన తండ్రిని హత్య చేసిన వ్యక్తిని హతమార్చారు. సాయంత్రం అయినా తరువాత హజ్రత్ ఉసామా రజి ప్రజలను అక్కడి నుండి బయలు దేరమని ఆదేశించారు. తమ ప్రయాణంను వేగంగా కొనసాగించారు. వారు రజి 9 రోజులలో ఖుర్ఆ లోతట్టు ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడి నుండి శుభవార్తను అందించు వారిని సైన్యం సురక్షితముగా ఉన్నదని తెల్పుటకు మదీనాకు పంపించారు. ఆ తరువాత వారు మరల ప్రయాణంను ప్రారంభించి 6 రోజులలో మదీనాకు చేరుకున్నారు. ఈ యుద్ధంలో ముసల్మాను సైనికుడు ఎవరు కూడ అమరుడు కాలేదు. ఈ విజయవంతమైన, సఫలీకృతమైన సైన్యం మదీనా చేరుకున్నాక హజ్రత్ అబూబకర్ రజి మరియు ముహాజిర్లు, మదీనా ప్రజలు సైన్యం సురక్షితముగా తిరిగి వచ్చినందుకు సంతోషాన్ని వ్యక్త పరుస్తూ వారిని కలవడానికి మదీనా బయటికి వచ్చారు. హజ్రత్ ఉ

సామా రజి తన తండ్రి గుర్రంపై స్వారి చేస్తూనే మదీనాలోకి ప్రవేశించారు. మరియు హజ్రత్ బురైదహ్ బిన్ హుస్సైబ్ రజి వారి రజి ముందు పతాకమును పట్టుకొని ప్రయాణించసాగారు. అలా వారు రజి మస్జిద్ నబ్వీకి చేరుకున్నారు. వారు రజి మస్జిద్‌లోకి ప్రవేశించి రెండు రకాతుల నమాజ్ సల్పినారు. ఆ తరువాత వారు తమ ఇంటికి చేరుకున్నారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 2, పుట 147, సిరియా ఉసామా బిన్ జైద్ రజి ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

విభిన్న కథనాల దృష్ట్యా చూసినచో ఈ సైన్యం 40 రోజుల నుండి 70 రోజుల వరకు బయట ఉండి తిరిగి మదీనాకు చేరుకున్నది.

(అల్ కామిల్ ఫిత్తారీఖ్, సంపుటి 2, పుట 200, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2006)

మరల ఇలా లిఖించబడి ఉన్నది. సుమారు ఇది ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల హజ్రత్ అబూబకర్ రజికు ఉన్నటు వంటి ప్రేమాభిమానం కారణము కావచ్చును. అందుకే ఉసామా రజి కోసం ఏ పతాకమును ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా తమ చేతులతో తయారు చేసి కట్టుకటారో ఆ పతాకమును ఇబ్నే అబూ ఖుహాఫా ఏ విధముగా విప్పగలడు అని హజ్రత్ అబూబకర్ రజి పేర్కొన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ స్వహస్తాలతో పతాకమును సిద్ధము చేసి కట్టినందున తరువాత ఉసామా సైన్యం మదీనాకు తిరిగి వచ్చినా కూడ ఆ పతాకమును విప్పకుండానే హజ్రత్ ఉసామా రజి ఇంట్లో వారి మరణం వరకు అలాగే దాచిపెట్టారు.

(అల్ మసీరతుల్ ఇస్లామీయ లి జీలుల్ ఖిలాఫతు అర్రాషిదతు రచయిత మునీర్ ముహమ్మద్ అల్ ఘజ్‌బాన్, సంపుటి 1, పుట 34-35, దారుస్సలాము 2015)

ఉసామా రజి సైన్యం ప్రభావాలను గూర్చి ఈ విధముగా వ్రాసారు: ఈ సైన్యం చాలా ప్రముఖమైన, సుదూర ప్రాంతాల వరకు ప్రభావాన్ని చూపింది. అందులో మొదటిది: పరిస్థితులు సరిగా లేవని చాలా తీవ్రంగా అభిప్రాయం వ్యక్త చేసి ఉసామా సైన్యాన్ని ఆపాలని ప్రయత్నించిన వారందరు ఖలీఫా నిర్ణయం ఎంతటి సమయస్ఫూర్తిని కల్గి ఉంటుందో అర్థం చేసుకున్నారు. పైగా హజ్రత్ అబూబకర్ రజి చాలా దూర దృష్టిని, అవగాహనను, ముందుచూపును కల్గి ఉన్నారని కూడ గ్రహించారు. రెండవ ప్రయోజనం: ఈ సైన్యంను పంపడానికి ముందు వరకు అరబ్ తెగలకు చెందిన ముసల్మానులు తమ మనోస్థైర్యాన్ని కోల్పోయారు. అందుకే ముసల్మానుల వద్ద బలం లేనప్పుడు ఈ సైన్యాన్ని పంపకూడదని కూడ భావించారు. ఇలాంటి వారిపై చాలా ప్రభావం పడింది. 3వ ప్రయోజనం, అరబ్ సరిహద్దు ప్రాంతాలపై కన్నేసి చూస్తున్న ఇతర దేశాలు ప్రత్యేకించి రోమన్ సామ్రాజ్యంపై ముసల్మానుల భయం పట్టుకున్నది. అందుకే రోమన్‌లు వీరు ఎలాంటి వారు?. ఒకవైపు వీరి ప్రవక్త మృతి చెందినా కూడ వీరు మా దేశాలపై దండయాత్రలు చేస్తున్నారు అని ఆశ్చర్యపోసాగారు.

(సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి సేలాబి పుట 258,268)

ప్రముఖ బ్రిటన్ విద్యావేత్త మరియు విమర్శకుడు సర్ థామనస్ వాకర్ అర్నోల్డ్ ఉసామా సైన్యంను గూర్చి ఈ విధమగా వ్రాసాడు:

[AFTER the death of Muhammad, the army he had intended for Syria was despatched thither by Abū Bakr, in spite of the protestations made by certain Muslims in view of the then disturbed state of Arabia. He silenced their expostulations with the words: "I will not revoke any order given by the Prophet. Medina may become the prey of wild beasts, but the army must carry out the wishes of Muhammad." This was the first of that wonderful series of campaigns in which the Arabs overran Syria, Persia and Northern Africa—overturning the ancient kingdom of Persia and despoiling the Roman Empire of some of its fairest provinces.]

(The Preaching of Islam By T.W. Arnold. Chapter III. Page 41. London Constable and Company Ltd. 1913)

అనువాదం: ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత అబూబకర్ ఉసామా సైన్యాన్ని యుద్ధానికి పంపించారు. ఆ సైన్యాన్ని సిరియా వైపు పంపించాలని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సంకల్పించుకున్నారు. ఒకవైపు అరబ్ మొత్తం ఆందోళనలో ఉన్నందున కొందరు ముసల్మానులు ఆ నిర్ణయాన్ని విభేదించారు. అయినా కూడ అబూబకర్ రజి వారిని, వారి విభేదాన్ని తమ ఈ వాఖ్యము ద్వారా మాట్లాడకుండా చేశారు. అనగా నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా జారి చేయబడిన ఏ ఆదేశాన్ని రద్దు చేయను. మదీనాలో అడవి క్రూరమృగాలు వేటాడుతున్న కూడ ఈ సైన్యం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆకాంక్షను తప్పకుండా నెరవేరుస్తుంది అని తెలిపారు. ఇది గొప్ప యుద్ధాలలో మొదటి యుద్ధం. దీని ద్వారా అరబ్, సిరియా, ఈరాన్ మరియు ఉత్తర ఆఫ్రికా వరకు ఆధీనులైనారు. పురాతన ఫార్సీయుల సామ్రాజ్యాన్ని అంతమొందించారు. రోమన్ సామ్రాజ్యాల ఆధీనంలో నుండి కూడ దాని అనేక రాష్ట్రాలను కూడ కైవసం చేసుకున్నది.

అదే విధముగా మరొక చోట ఈ విషయాన్ని ప్రస్తావించుతూ ఇన్‌సైక్లోపీడియా ఆఫ్ ఇస్లాంలో హజ్రత్ ఉసామా రజిను గూర్చి ఈ విధముగా వ్రాసారు.

The newly-elected caliph Abu Bakr ordered the expedition to be resumed, in accordance with the Prophet's wishes, though the tribes were already in revolt. Usama reached the region of al-Balka in Syria, where Zayd had fallen, and raided the village of Ubna......His victory brought joy to Medina, depressed by news of the ridda, thus acquiring an importance out of proportion to its real significance, which caused it later to be regarded as the beginning of a campaign for the conquest of Syria.

(The Encyclopaedia of Islam vol. 10 Page 913 Under Usama Printed by Leiden brill 2000)

అనువాదం: నూతనంగా ఖలీఫాగా ఎన్నుకోబడిన అబూబకర్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆకాంక్షను నెరవేర్చుటకు ఉసామా సైన్యం తప్పకుండా తమ కార్యదీక్షతకు వెళ్ళుతుందని ఆదేశించారు. నిజానికి చూసినచో అప్పటికే అరబ్ తెగల వారు తిరుగుబాటు చేయసాగారు. ఉసామా సిరియా దేశంలోని బల్కా ప్రాంతానికిచేరుకున్నారు. అక్కడే జైద్ హత్య చేయబడ్డారు. ఉసామా ఉబ్నా నగరంపై దాడి చేసి విజయాన్ని సాధించారు. వారి విజయం వలన ధర్మభ్రష్టత్వానికి చెందిన వార్తల వలన తీవ్ర ఆందోళనకు గురైన మదీనా వాసులు సంతోషంతో ఎగిరి గంతులేసారు. ఈ యుద్ధం ఒక ప్రత్యేక యుద్ధ ప్రభావాన్ని నెలకొల్పింది. అందువలనే ఈ విజయాన్ని సిరియా దేశపు విజయపు ద్వారముగా పేర్కొనడం జరిగింది.

హజ్రత్ అబూబకర్ రజి మరల ఎదుర్కొన్న మరోక చాలెంజ్ ఏమిటనగా, జకాత్ ఎగవేతదారులు, తిరస్కరుల సమస్య. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన వార్త అరబ్ మొత్తానికి వ్యాపించినది. అప్పుడు నలువైపుల నుండి ధర్మభ్రష్టత్వం మరియు విద్రోహపు మంటలు ఎగిసి పడసాగాయి. అల్లామా ఇబ్నే ఇస్‌హాఖ్ ఇలా పేర్కొన్నారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన సమయంలో అరబ్ తెగలవారు ఇస్లాంను వీడడం ప్రారంభించారు. కేవలం రెండు మస్జిద్‌లకు చెందినవారు అనగా మక్కా మరియు మదీనా ప్రజలు మాత్రమే మిగిలారు.

(అల్ బిదాయతు వన్నిహాయతు, లి ఇబ్నే కసీర్ సంపుటి 3, భాగం 6, పుట 309, ఫసలు ఫి తన్‌ఫీజు జైసే ఉసామా బిన్ జైద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత మక్కా ప్రజలు ధర్మ భ్రష్టులు కాలేదు. ఇందుకు చెందిన వివరణ ఈ విధముగా గలదు. సుహైల్ బిన్ అమర్ మక్కా విజయం రోజున ఇస్లాంను స్వీకరించారు. వీరు బదర్ యుద్ధంలో అవిశ్వాసుడైనందున ముసల్మానుల చేతిలో ఖైది చేయబడ్డాడు. వారు తమ పేదాలపై గుర్తును పెట్టుకున్నారు. హజ్రత్ ఉమర్ రజి ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఈ విధముగా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ (స)! అతడు గుర్తులు పెట్టించుకున్న చోటకు చెందిన రెండు దంతాలను తీయించండి. ఫలితముగా అతడు ఎన్నడు కూడ మీకు వ్యతిరేకముగా ఉ

పన్యాసలు చేయడు అని అన్నారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఓ ఉమర్! అతనిని వదిలి వేయుము. అతి త్వరలో ఇతడు ఉన్న స్థాయిని చూసి నీవే అతనిని పొగడ్తావు.

హజ్రత్ ఉమర్ రజి అతనిని శిక్షించాలని చూడసాగారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దు వద్దు అతనిని వదిలి వేయుము. ఒకానొక సందర్భములో అతడు నిలిచి ఉన్న స్థాయిని చూసి నీవే అతనిని పొగడ్తావు అని సమాధానం ఇచ్చారు. మొత్తానికి వారు ఇలా తెలిపారు: ఆ స్థాయి నాకు ఎప్పుడు వచ్చిందనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన వార్త వినగానే మక్కా ప్రజలు చలించసాగారు. అరబ్ ప్రజలు ఇస్లాంను వీడడంను ఖురైష్‌లు చూస్తున్నారు. మరోవైపు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాకు అమీర్‌గా నియమించిన హజ్రత్ అత్తాబ్ బిన్ అసీద్ ఉమవీ రజి తల దాచుకున్నాడు. ఆ సమయంలో హజ్రత్ సుహైల్ బిన్ అమర్ రజి ఉపన్యసించడానికి నిలబడ్డారు. ఆపై ఇలా ఉపన్యసించారు: ఓ ఖరైష్ తెగలారా! అందరి కంటే చివరిలో ఇస్లాంను స్వీకరించి అందరి కంటే ముందుగా ఇస్లాంను వీడినవారిలో మీరు చేరకండి. దేవుని ప్రమాణం! ఏ విధముగానైతే సూర్యుడు ఉదయించగానే, చంద్రుడు నెల పొడవగానే వాటి వెలుగు ఎలా నలు దిక్కులకు వ్యాపించునో అదే విధముగా ఈ ధర్మం కూడ వ్యాపించును. ఇలా వారు రజి అనగా సుహైల్ చాలా సేపు ఉపన్యసించాడు. ఫలితముగా వారి ఉపన్యసం మక్కా వారి మనస్సులను ప్రభావితం చేసింది. కావున వారు ఇస్లాంను వీడకుండా ఉండిపోయారు. హజ్రత్ అత్తాబ్ బిన్ అసీద్ రజి దాక్కున్నారు. కాని వారు కూడ పిలువబడ్డారు. అలా ఖురైష్‌లు ఇస్లాంపై స్థిరముగా ఉండిపోయారు.

(ఉసదుల్ ఘాబా, సంపుటి 2, పుట 585, సుహైల్ బిన్ అమర్ రజి ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

ఇస్లాంను వీడిన వారిలో అనేక వర్గీయులు ఉన్నారు. వారిని గూర్చి తెల్పుచూ హ్‌రజత్ అబూబకర్ రజి జీవిత చరిత్రను లిఖించు వారు ఇలా పేర్కొన్నారు. ఇస్లాంను వీడు విధానాలు కూడ భిన్నముగా ఉన్నాయి. కొందరు బహ్యాముగానే ఇస్లాంను వీడి షనియ్యితావర్ విగ్రహారాధకులుగా మారిపోయారు. కొందరు ప్రవక్తుత్వ ప్రకటన చేశారు. కొందరు ఇస్లాం నుండి ముఖము చేటేశారు. నమాజ్‌లు సల్పేవారు కాని జకాత్ చెల్లించేవారు కాదు. కొందరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వస్లం మృతి వలన సంతోషించారు. మూర్ఖత్వపు సాంప్రదాయాలు, ఆచారాలకు బానిసలైనారు. కొందరు ద్రిగ్భాంతికి గురైనారు. ఎవరికి విజయం లభిస్తుందో చూద్దాం అని ఎదురు చూడసాగారు. ఇలాంటి కోణాలన్నింటిని జీవిత చరిత్రకారులు మరియు ఫిఖ్హాకు చెందిన ఉలమాలు వివరముగా పేర్కొన్నారు. ఇమాం ఖత్తాబి ఇలా పేర్కొన్నారు. ఇస్లాంను వీడినవారు రెండు విధాలుగా ఉన్నారు. ఒకరు పూర్తిగా ఇస్లాంను ధర్మాన్ని వీడారు. ఈ వర్గానికి చెందిన వారిలో మరల రెండు వర్గాలు గలవు. ఒక వర్గీయులు ముసల్మా కజ్జాబ్ మరియు అస్వద్ అన్సీని విశ్వసించువారు. వారి ప్రవక్తుత్వాన్ని బలపర్చుతారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వంను తిరస్కరించారు. రెండవ వర్గీయులు ఇస్లాం ధర్మాదేశాలను తిరస్కరించసాగారు. ధర్మశాస్త్రమును వ్యతిరేకించసాగారు, నమాజ్ మరియు జకాత్ వంటి వాటిని వీడి మూర్ఖముగా వ్యవహరించసాగారు. అదే విధముగా ఇస్లాంను వీడిన వర్గీయులలో రెండవ వర్గీయులు నమాజ్ మరియు జకాత్‌ల మధ్య విభేదాన్ని సృష్టించారు. నమాజ్ సల్పేవారు కాని జకాత్ బాధ్యతను చెల్లించేవారు కాదు. ఖలీఫాకు చెల్లించుటకు తిరస్కరించారు. అలా జకాత్ నిలుపదల చేసిన వారిలో కొందరి మనస్సులో జకాత్ చెల్లించాలి అనే ఆకాంక్ష ఉన్నా కూడ వారి నాయకులు వారిని చెల్లించకుండా అడ్డుకునేవారు.

ఇస్లాంను వీడిని వారిని అనేక వర్గీయులగా విభజించారు. ఇలా విభజించడంలో ఖాజి ఇయాజ్ గారి విభజన సరైనదిగా కనిపిస్తుంది. కాని వారు మూడు విభాగాలలో విభజించారు. ఒకరు విగ్రహారాధనను ఎంచుకున్నారు. రెండవ వారు ముసల్మా కజ్జాబ్ మరియు అస్వద్ అన్సీని అనుసరించసాగారు. ఇరువురు ప్రవక్తుత్వ ప్రకటన చేసినవారే. మూడవ వారు ఇస్లాంను అనుసరిస్తున్నారు కాని జకాత్ చెల్లించుటకు సిద్ధమగా లేరు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతోనే జకాత్ బాధ్యతలు చెల్లిపోయాయి అని భ్రమించ సాగారు.

మరల డాక్టర్ అబ్దుర్రహ్మాన్ ఇలా పేర్కొన్నాడు: ఇస్లాంను వీడిన వారు 4వర్గీయులుగా ఉన్నారు. ఒకరు విగ్రహారాధనను అనుసరించిన వారు, రెండవ వర్గీయులు అసత్య ప్రవక్త ప్రకటన చేసిన వారిని అనగా అస్వద్ అన్సీ మరియు ముసైల్మా కజ్జాబ్‌ను అనుసరించువారు. మూడవ వర్గీయులు జకాత్‌ను తిరిస్కరించిన వారు. 4 వర్గీయులు జకాత్ వ్యవస్థ ప్రాధాన్యను తిరస్కరించకున్నా కూడ అబూబకర్ రజి అల్లాహ్ తాలా అన్‌హుకు చెల్లించుటకు నిరాకరించారు.

(సయ్యిదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం, వ్యవహారశైలి. డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి అనువాదం, పుట 272-273, ప్రచురణ అల్ పుర్ఖాన్ ముజప్ఫర్ ఘడ్ పాకిస్తాన్)

జకాత్ చెల్లించకుండా తిరస్కరించిన వారిలో ప్రత్యేకించి మదీనాకు సమీపంలో ఉన్నటు వంటి తెగలవారు ముందున్నారు. వారిలో అబస్ మరియు జుబ్‌యాన్ వారితో కలిసి మెలసి ఉన్నటు వంటి బనూ కినాన మరియు ఘత్ఫాన్ మరియు ఫజార వారు ఉన్నారు.

(హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ ముహమ్మద్ హుసైన్ హైకల్, అనువాదం పుట 101, ఇల్మ్ వ ఇర్ఫాన్ పబ్లిషర్ష్ లాహోర్)

హవాజన్ తెగవారు సంకోచంలో పడ్డారు. వారు కూడ జకాత్ చెల్లించడాన్ని నిరాకరించారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 254, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)

జకాత్‌ను తిరస్కరించువారిని గూర్చి హజ్రత్ అబూబకర్ రజి అనుచరుల నుండి సలహాలు కోరారు. ఈ క్రమంలో హజ్రత్ అబూబకర్ రజి ప్రముఖ అనుచరులు ఏకం చేసి, జకాత్ చెల్లించని వారితో యుద్ధం చేద్దాం అని అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. అనగా తమను తాము ముసల్మానులుగా పరిగణించుకుంటూ జకాత్ చెల్లించని వారితో పోరాడుదాం. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి మరియు అనేక మంది ముసల్మానులు మనం అల్లాహ్ మరియు అతని ప్రవక్తను విశ్వసించు వారితో ఏ మాత్రం యుద్ధం చేయకూడదని, వారి సహకారంతో ధర్మ భ్రష్టులతో పోరాడాలని తమ అభిప్రాయాలను వ్యక్త పరిచారు. మరి కొందరు ఈ అభిప్రాయాన్ని వ్యతిరేకించారు. కాని వారి సంఖ్య చాలా తక్కువగా ఉన్నది.

(హజ్రత్ సయ్యిదినా అబూబకర్ సిద్దీఖ్ రజి ముహమ్మద్ హుసైన్ హైకల్ పుట 135, మక్తబ జదీద్ లాహోర్)

మరొక కథనములో ఈ విధముగా గలదు. అనుచరులు హజ్రత్ అబూబకర్ రజికు ఈ విధముగా సలహా ఇచ్చారు. జకాత్ చెల్లించని వారిని వారి స్థితిలోనే వదిలిపెట్టండి. వారి మనస్సులను జయించండి. తద్వారా విశ్వాసం వారి మనస్సులో స్థిరపడుతుంది. ఆ తరువాత వారి నుండి జకాత్‌ను సేకరించవచ్చు. హజ్రత్ అబూబకర్ రజి ఈ సలహాను స్వీకరించకుండా తిరస్కరించారు.

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |

**దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

(అల్ బిదాయత్ వన్నిహాయతు సంపుటి 3, భాగం 6, పుట 308, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001)

హజ్రత్ అబూబకర్ రజి జకాత్‌ను చెల్లించని వారితో యుద్ధం చేయాలని, వారిని తప్పకుండా జకాత్ చెల్లించువారిగా మార్చాలని భావించేవారు. ఈ క్రమంలో వారు చర్చిస్తూ ఎంత బిగ్గరగా మాట్లాడేవారనగా, ఆ పదాలు ఈ విధముగా ఉండేవి.

దేవుని ప్రమాణం! ఒకవేళ జకాత్ చెల్లించని వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఒక త్రాడును జకాత్‌గా చెల్లించేవారైనను దాని కోసమైన నేను వారితో యుద్ధం చేస్తాను.

(హజ్రత్ సయ్యదినా అబూబకర్ రజి ముహమ్మద్ హుస్సైన్ హైకల్ పుట 135-136, మక్తబ జదీద్ లాహొూర్)

బుఖారికి చెందిన కథనములో ఈ విషయంను గూర్చి ఈ విధముగా వివరముగా ఉన్నది. అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. మీరు ప్రజలతో ఎలా యుద్ధం చేస్తారు. నిజానికి చూసినచో రసూలుల్లాహ్ స ఇలా తెలిపారు కదా! ఉమిర్‌తు అన్ ఉఖాతిలన్నసా హత్తా యఖూలూ లా ఇలాహ ఇల్లల్లాహు ఫమన్ ఖాలహో ఫఖద్ అసమ మిన్ని మాలహు వ నఫ్‌సహు ఇలా బి హఖ్ఖిహీ వ హిసాబుహు అలల్లాహి అనగా నాకు తెలుపబడింది. నేను ప్రజలతో యుద్ధం చేస్తాను. ఎప్పటి వరకు అనగా వారు లా ఇలాహ్ ఇల్లల్లాహు ను స్వీకరించునంత వరకు. ఎవరైతే దీనిని స్వీకరిస్తారో వారు నా నుండి తన ప్రాణాలు, ధనమును కాపాడుకున్నారు. ఏదైన కారణం ఉన్నచో వేరు. వారి లెక్కలు అల్లాహ్ బాధ్యత. అని అన్నారు. అందుకు హజ్రత్ అబూబకర్ అజి ఇలా అన్నారు. దేవుని ప్రమాణం! నేను తప్పకుండా వారితో యుద్ధం చేస్తాను. ఎవరైతే నమాజ్ మరియు జకాత్‌ల మధ్య విభేదాన్ని చూపుతారో. ఎందుకనగా ధనం నుండి సేకరించు భాగమే జకాత్. దేవుని ప్రమాణం! ఒకవేళ వారు మేక పిల్లను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో జకాత్‌గా చెల్లించి నా సమయంలో చెల్లించనిచో వారు చెల్లించు వరకు నేను వారితో యుద్ధం చేస్తాను అని అన్నారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. దేవుని ప్రమాణం! ఇలా ఎన్నడు జరుగదు. కాని అల్లాహ్ తాలా హజ్రత్ అబూబకర్ రజికు నచ్చజెప్పాడు కావున వారు చెప్పునదే నిజమని నేను అర్థం చేసుకున్నాను.

హజ్రత్ సయ్యద్ జైనులాబిదీన్ వలి ఉల్లాహ్ షా రజి గారు హదీస్ అసమ మిన్ని మా లహు వ నఫ్‌సహు ఇల్లా బి హఖ్ఖిహీ ను విశ్లేషిస్తూ ఈ విధముగా పేర్కొన్నారు. ఇల్లా బిహఖ్ఖిల్ ఇస్లామి అనే పదాన్ని చూసినచో ఆంశంయొక్క ఉద్దేశమును తెల్పుచుంది. ఒక ముసల్మానుడు లా ఇలాహ్ ఇల్లలహు అని పలుకుతూ ఒకవేళ ఇస్లాం హక్కులను చెల్లించనిచో అతడు కూడ ప్రశ్నించబడుటకు అర్హుడు. కేవలం విశ్వసించి శిక్ష నుండి తప్పించుకోలేడు. బిహఖ్ఖిల్ ఇస్లాం కు రెండు అర్థాలు గలవు. ఒకటి ఇస్లామీయ హక్కుల ప్రస్తావనలో హఖ్ ప్రాధాన్యతను తెల్పుతుంది. అది బహువచన భావాన్ని ఇస్తుంది. రెండవ అర్థమేమనగా, ఇస్లాం ప్రాణాలకు, ధనానికి ఎక్కడైతే అత్యవసరమో అక్కడ హఖ్ఖుల్ అమర్ అస్‌బతహు వ అవ్‌జబహు అనగా దానిని తప్పకుండా నిర్ణయిస్తుంది. ఇక్కడ సంఖ్యాపరంగా ఉపయోగించబడుతుంది.

(సహి బుఖారి, కితాబుల్ ఈమాన్, సంపుటి 1, పుట 65)

సమాజ సభ్యుల సంరక్షణ హక్కుల చెల్లింపుపై ఆధారపడి ఉంటుంది. ఏ విధముగానైతే పన్నులు చెల్లించకపోవడాన్ని ద్రోహంగా, శిక్షార్హుడిని చేస్తుందో అదే విధముగా జకాత్ చెల్లించకపోవడము కూడ శిక్షార్హుడిని చేస్తుంది. హజ్రత్ ఉమర్ రజి ముందుగా హజ్రత్ అబూబకర్ రజితో ఏకీభవించలేదు. కాని ఇల్లా బి హఖ్ఖి అనే పదాన్ని వినగానే వారి అభిప్రాయాన్ని అంగీకరించారు. ఈ ఘటన ద్వారా తెలియునదేమనగా, కేవలం నాలుకతో లా ఇలాహ్ ఇల్లల్లాహ్ పలికి సత్కార్యములు చేయనిచో అది ఎలాంటి ప్రయోజనాన్ని కల్గించదు. .. ఇందుకు తగిన శీర్షిక ఏమిటనగా, ఫ ఇన్ తాబూ వ అఖామూ స్వలాత వ ఆతూ జ్జకాత ఫఖల్లూ సబీలహుం.

ఈ అధ్యాయంలో పైన తెల్పిన సూక్తి ఆంశాన్ని తెలియజేస్తూ అల్లాహు తాలా ఇలా తెలిపాడు ఫ ఇన్ తాబూ వ అఖాముస్వలాత వ ఆతుజ్జకాత వ ఇఖ్‌వానుకుం ఫి ద్దీన్ అనగా ఒకవేళ ప్రాయశ్చిత్తం చేసి, నమాజ్‌ను సల్పినచో, జకాత్ చెల్లించినచో వారు మీ ధార్మిక సోదరులు వారిని మీరు తక్కువచేసి చూడరాదు. ఈ పదాల ద్వారా తెలియునదేమనగా ఈ మూడు విషయాలలో ఏ ఒక్కటి వదిలిన అతడు ముసల్మానుడు కాడు. ఇస్లాం 5 ప్రాథమిక హక్కులను తప్పకుండా ఆచారించాలని చెప్తుతుంది. స్వయముగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకూడ ఇల్లా బిహఖ్ఖిహీ అని తెల్పుచూ ఇన్‌ఫాఖ్ ఫి సబీలుల్లాహ్‌ను సమాజంలో బలహీనుల హక్కుగా పేర్కొన్నారు. అనగా ఆర్థిక స్థోమత ఉన్నవారు ఇస్లామీయ ఆదేశాలను పాటిస్తూ వారిపై ఎంతైతే ధనం హక్కుగా తేలుతుందో దానిని వారు చెల్లించాలి. ఈ రూపంలో వారి హక్కులనుకూడ కాపాడడం జరిగింది. ఇల్లా బి హఖ్ఖి పదాల ద్వారా హజ్రత్ అబూబకర్ రజి ఎంతో సూక్ష్మమైన దృష్టితో నిరూపించారు. హజ్రత్ అబూబకర్ రజి దృష్టిలో జకాత్ చెల్లించక పోవడం ద్రోహమే అనబడుతుంది. జకాత్ చెల్లించని వారు ఇస్లామీయ సమాజపు సభ్యులు కాలేరు. కావున అలాంటి ద్రోహులతో యుద్ధం చేయడం తప్పని సరి. ఇస్లాం నిస్సంకోచముగా లా ఇక్రాఅఫిద్దీన్ (ధర్మం విషయంలో ఎలాంటి ఒత్తిడి లేదు) అనే ఉపదేశంలో ధర్మం విషయంలో స్వతంత్రం గలదని తెలిపింది. కాని ఎవరైతే బాహ్యముగా ముసల్మానులుగా, ముస్లిం సమాజంలో భాగస్వాములుగా ఉంటూ రక్షణ పొందుతారో, దాని శుభముల నుండి ప్రయోజనాన్ని పొందుతారో, సమాజిక పరమైన హక్కులనుండి లాభాలను పొందుతారో వారు ఇస్లాం నిర్ధేశించిన వ్యక్తిగతమైన హక్కులు, బాధ్యతలను చెల్లించకుండా ఉంటారో అలాంటి వారికి రక్షణ మరియు ప్రయోజనాలను కల్పించవలసిన అవసరం లేదు. ప్రపంచంలోని ఏ ప్రభుత్వం కూడ చట్టాలను ఉల్లఘించేవారిని, విద్రోహ చర్యలకు పాల్పడేవారిని భరించలేదు. కావున జకాత్ మరియు సద్ఖాతు వ్యవస్థ నిజానికి సమాజంతో ముడిపడి ఉన్నది. అంతేగాని వ్యక్తితో కాదు. దాని ఫలితాలు మరియు ప్రభావాలు కూడ సమాజంతోనే ముడిపడి ఉన్నాయి కాని వ్యక్తులతో కాదు.

(సహి బుఖారి కితాబు జ్జకాత్, అనువాదం సంపుటి 3, పుట 14-15)

మరొక కథనములో ఈ విధముగా గలదు. ఆ సమయంలో హజ్రత్ ఉమర్ రజి ఇలా విన్నవించారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫా గారు! ప్రజల మనస్సులను జయించండి, వారితో సున్నితముగా వ్యవహరించండి. అందుకు హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఉమర్ రజితో మూర్ఖత్వపు కాలంలో నీవు చాలా వీరత్వాన్ని ప్రదర్శించావు. ఇస్లాంలో మాత్రం పిరికితనాన్ని ప్రదర్శిస్తున్నావు అని అన్నారు.

(మిష్కాత్ మషాబిహ్, సంపుటి 2, కితాబుల్ ఫజాయిల్ వ షిమాయిల్ హదీస్ 6024, పుట 492, మక్తబ దారుల్ అర్ఖమ్)

మొత్తానికి జకాత్‌ను తిరస్కరించు వారితో యుద్ధం చేయడం, మరియు దాని వలన ముసల్మానులపై ముస్లిమేతరులపై ఎలాంటి ప్రభావం పడింది అనే విషయాన్ని గూర్చి తరువాత ఇన్షా అల్లాహ్ ప్రస్తావించదెను.

ఈ రోజు మరల నేను ప్రపంచ పరిస్థితులను గూర్చి చెప్పదలిచాను. ఇరు ప్రభుత్వాలకు బుద్ధిని ప్రసాదించాలని, తెలివి తేటలను ఇవ్వాలని, మానవత్వాన్ని హత్య చేయకుండా కాపాడాలని దుఆ చేయండి. దీనితో పాటు ముసల్మానులు కూడ ఈ యుద్ధంతో గుణపాఠం నేర్చుకోవాలి. ఏ విధముగా వీరందరు ఏకతాటిపై ఉన్నారో చూడండి. కాని ముసల్మానులు ఒకే కలిమాను పఠిస్తున్నా కూడ ఎన్నడు ఏక తాటిపైకి రాలేదు. ఒక్కొక్క దేశాన్ని నాశనం చేసుకుంటూ వచ్చారు. ఇరాక్‌ను నాశనం చేశారు, సిరియాను నాశనం చేశారు, యమన్‌ను నాశనం చేశారు. ఏకతాటిపైకి రావడానికి బదులుగాస్వయముగా ముసల్మానులు నాశనం చేస్తున్నారు,

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

ముస్లిమేతరులతో కూడ నాశనం చేయిస్తున్నారు. కనీసం వీరి నుండి ఐక్యతకు చెందిన గుణపాఠమైన నేర్చుకోవాలి.

అల్లాహ్ తాలా ముస్లిం సమాజాన్ని కరుణించుగాకా! ముసల్మానులను కరుణించుగాకా! ముస్లిం వర్గీయులను కరుణించుగాకా!. ఈ ప్రజలు నేటి కాలపు ఇమాంను స్వీకరించినప్పుడే ఇది సాధ్యమవుతుంది. ఈ లక్ష్యం కోసమే అల్లాహ్ తాలా వారిని ఈ కాలంలో పంపించాడు. అల్లాహ్ తాలా తెలివి తేటలను ప్రసాదించుగాకా!. వీరు తమ పరిస్థితులను చక్కబెట్టుకోవడం కోసం మరియు వీరు తమ సాధానాలు మరియు పరికరాలను ఉపయోగించుకుంటూ ప్రపంచాన్ని యుద్ధం నుండి అడ్డుకొనువారు కావాలని దుఆ చేయండి. అంతేగాని స్వయముగా యుద్ధాలలో పాల్గొనకూడదు.

నమాజ్ తరువాత నేను ఒక పరోక్ష జనాజ నమాజ్‌ను చదువిస్తాను. జనాజ సయ్యద ఖైసర జఫర్ హాష్మి గారిది. వీరు జఫర్ ఎక్బాల్ హాష్మి గారి శ్రీమతి. లాహెూర్ కు చెందినవారు కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. మృతురాలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి స్సలాం గారి అనుచరులు సయ్యద్ ముహమ్మద్ అలీ బుఖారి గారి మనుమరాలు. సయ్యద్ నజీర్ అహ్మద్ బుఖారి గారి ఇంట్లో జన్మించారు. వివాహం తరువాత వీరు అనేక ప్రాంతాలలో నివాసం ఉన్నారు. 1961లో వారి వివాహమైనది. ఆ తరువాత 1981లో వారు అల్లామా ఇఖ్బాల్ టౌన్ లాహెూర్‌కు మకాం మార్చారు. అక్కడ లజ్నాకు సేవలందించు భాగ్యాన్ని పొందారు. సదర్ గాకూడ, మరియు సెక్రటరిగా కూడ సేవలందించారు. నమాజ్ మరియు ఉపవాసాలను క్రమం తప్పకుండా పాటించేవారు. దుఆలు చేసేవారు. సానుభూతి చేపేవారు. ఆతిథ్యం చేయువారు, సహన శీలురాలు. కృతజ్ఞత గలవారు. చాలా పుణ్యాత్మురాలు, స్వచ్ఛమైన మహిళ. ఖిలాఫత్ పట్ల చాలా అభిమానం గలవారు. విధేయతను ప్రదర్శించువారు. చందాలలో ఇతరుల కంటే ఎక్కువగా చందా చెల్లించువారు. సంవత్సరపు ప్రారంభంలోనే చందా చెల్లించువారు, అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వసియ్యత్ చేశారు. వీరి జ్ఞాపకార్థం వీరి భర్తతో పాటు 5 కుమారులు 1 కుమార్తే గలరు. ఒక కుమారుడు మహ్మూద్ ఇక్బాల్ హాష్మిగారు దైవమార్గంలో ఖైదిగా ఉన్నారు. ప్రస్తుతం లాహెూర్ జైలులో ఉన్నారు. వారికి జైలు నుండి బయటికి రావడానికి అనుమతి లభించలేదు, కాని వారి తల్లిని కడసారి చూసుకునే అవకాశాన్ని కల్పించారు. అహ్మదీయులకు వ్యతిరేకముగా ఇస్లామీయ పదాలను వాడినందుకు పెద్ద పెద్ద శిక్షలు విదిస్తుంటారు. జనాజలో పాల్గొనడానికి కూడ జైలు నుండి బయటికి రానివ్వడం లేదు. కాని పెద్ద పెద్ద హంతకులకు మాత్రం అనుమతి లభిస్తుంది. మొత్తానికి అల్లాహ్ తాలా ఈ దేశ ప్రభుత్వాన్ని కరుణించుగాకా! మహ్మూద్ ఇక్బాల్ గారు మరియు వారి ముగ్గురు మిత్రులకు వ్యతిరేకముగా జూన్ 2019లో కేసుపెట్టారు. వారికి జమానత్ కూడ లభించింది.కాని మరల ఆగష్టు 2021లో జమానత్‌ను రద్దుచేశారు. మరల వారిని కోర్టులోనే అరెస్ట్ చేశారు. అల్లాహ్ తాలా వారి విడుదలకు త్వరగా ఏర్పాట్లు చేయునుగాకా!. మృతునికి ఒక మనుమడు హాషిం ఇక్బాల్ హాష్మి గారు యు.కేలో మురబ్బిగా ఉన్నారు. అల్లాహ్ తాలా వారికి వారి బాపమ్మ సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్పించుగాకా!. వారి పిల్లలకు కూడ అవకాశాన్ని కల్పించుగాకా!. మృతురాలిని మన్నించుగాకా!.

(2వ పేజి తరువాత) ఛక్రవర్తిత్వం ప్రపంచముదైనా ముస్లింల చక్రవర్తిత్వం ప్రాపంచికమైనది కాదు. ఆ చక్రవర్తిత్వం వారికి ధర్మమును ఆచరించుట వలన లభించినది. అందుకోసమే అది ధర్మమునకు అనుగుణంగా నడిచినది. అందుకోసమే ఆ పాలనలో విశిష్టతలు గలవు. వాటివలనే భిన్న ధర్మములైన కూడ ప్రజలు ముస్లింల పాలనను కోరుకునేవారు. వారి పాలనే కొనసాగినది. వాస్తావానికి ముస్లింలకు పరిపాలన బాధ్యతలు లా ఇలాహ్ ఇల్లల్లాహ్ ముహమ్మదు ర్రసూలుల్లాహ్ ఫలితంగా లభించినవి. ఎందుకనగా కేవలం నోటి వాగ్దానాలు చేయువారు ప్రపంచమును కూడ చేజార్చుకొందురు. కాని ఏవరికైతే స్వచ్ఛమైన ధర్మము లభిస్తుందో వారి ప్రవర్తనలు, మరియు ప్రపంచం సరిదిద్దుకొనును. నేటి ముస్లిం పాలకులు ఈ సూక్ష్మాంశాన్ని అర్ధం చేసుకొని ఈ విధముగా పరిపాలన కొనసాగించినచో ఎంత బాగుండును!.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ర.అ ఇలా తెల్పిరి. అల్లాహ్ తాలాతో ఏర్పర్చుకునే అనుబంధాన్ని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక వ్యాపారి ఉదాహారణ నిచ్చుచు ఇలా తెల్పిరి. ఒక వ్యాపారి తాను ప్రయాణంపై వెళ్ళుచున్నందున తిరుగు ప్రయాణంలో తీసుకొనుట కొరకు తమ పట్టణ న్యాయాధిపతి వద్ద కొంత కాలం కొరకు ఒక పెద్ద మొత్తాన్ని దాచి పెట్టుకొనెను. ప్రయాణం ముగించుకొని వచ్చిన పిదప తన ధనమును అడుగగా ఆ న్యాయాధిపతి ఎలాంటి ధనం లేదని తిరస్కరించెను. పైగా నేను ఎవరి ధనంను నా వద్ద జాగ్రత్తపర్చుకోలేదు, జాగ్రత్త పర్చుకోను అని తేల్చి చెప్పెను. ఎంత ధనం? ఎవరికిచ్చావు ? అని ఎదురు ప్రశ్నించెను. వ్యాపారి ఎన్నో సూచికలు తెల్పిన కూడ నేను ఎవరి ధనంను నావద్ద జాగ్రత్తపర్చుకోలేదు అని తిరస్కరించేవాడు. దాంతో వ్యాపారి ఆందోళన చెందసాగెను. చివరికి ఒక వ్యక్తి చక్రవర్తి ఫలాన రోజున తన దర్బారును ఏర్పాటు చేయును ఆ రోజు ప్రజలందరు చక్రవర్తితో తమ సమస్యలను చెప్పుకొనవచ్చును కావున మీరు కూడ వెళ్ళి మీ సమస్యను తెల్పుకోగలరని అతనికి సలహా ఇచ్చెను. అతను ఆ విధంగానే ఆచరించెను. అతని వద్ద ఎలాంటి ఆధారాలు లేనందున, ఆధారాలు లేకుండ న్యాయాధిపతిని దోషిగా నిర్ధారించలేరు కావున చక్రవర్తియే అతనికి ఒక సలహా ఇచ్చెను. ఫలాన రోజున నా రథ యాత్ర మరియు ఊరేగింపు కార్యక్రమాలు జరుగును. పట్టణంలో ప్రవేశించే సమయానికి నీవు న్యాయాధిపతి వద్ద నిలచి ఉండుము. ఎందుకనగా రోడ్లపై పెద్ద, పెద్ద అధికారులందరు స్వాగతించుటకు నిలుచుందురు. నేను నీ వద్దకు చేరుకోగానే నీతో నిర్మోహమాటంగా మాట్లడుదును. నీవు కూడ నాతో మిత్రుని వలే ప్రవర్తించుము. నేను చక్రవర్తినని భయపడకుము. ఏదో ఒక మార్గం లభించును. చాలా కాలం నుండి కనిపించడంలేదని నేను నిన్ను ప్రశ్నించెదను. అందుకు సమాధానంగా గత కొద్ది రోజులుగా నేను ప్రయాణంలో ఉన్నాను. ప్రయాణం నుండి రాగానే ఒక వ్యక్తి వద్ద దాచుకొనిన ధనవిషయంలో తగువు జరుగుచున్నది. సాధించుకునే ప్రయత్నంలో ఉన్నాను అని తెల్పుమనెను. అందకు ప్రతి సమాధానంగా నేను న్యాయాధిపతి ముందే ఈ తగువు విషయంలో నన్ను ఆశ్రయించకపోయావా? అని ప్రశ్నించెదనని చక్రవర్తి తెల్పి అందుకు నీవు ఒకవేళ ఇచట పరిష్కారం కానిచో నిన్నే ఆశ్రయించెదనని సమాధానం చెప్పమని సూచించెను. ఆ విధంగా చక్రవర్తి వచ్చిన రోజు వ్యాపారి అలానే నడుచుకొనెను. ప్రశ్నలు, సమాధానాలు ముగిసినవి. న్యాయాధిపతి ఆరోజు చక్రవర్తి ఆహ్వానం కొరకు రోడ్డుపై నిలబడి వారి సంభాషణంతయు వినెను. చక్రవర్తి రథం ఎప్పుడైతే ముందుకు సాగినదో ఆ న్యాయాధిపతి వ్యాపారి వద్దకు వచ్చి ఒక రోజు మీరు నావద్దకు వచ్చిరి. ఏదో ధనం గూర్చి అడిగితిరి. నా జ్ఞాపకశక్తి మందగించినది. కొన్ని చిహ్నములు తెల్పుమనెను. వ్యాపారి ఇంతకు ముందు తెల్పిన చిహ్నములనే మరల తెల్పెను. ఆ న్యాయాధిపతి చక్రవర్తి యెక్క ప్రవర్తనను, నడవడికను గమనించినందున ఈ చిహ్నములను ముందే ఎందుకు తెల్పలేదనెను. పైగా ఆ ధనం నా వద్దనే యున్నది ఇప్పుడే తీసుకొచ్చి ఇచ్చెదననెను.

ఒక ప్రపంచ చక్రవర్తియే ఎవరికైతే మిక్కిలి శక్తి సామార్ధ్యములుండవో అతని స్నేహం మానవున్ని ఈ స్థాయినికి చేర్చినప్పుడు పెద్ద, పెద్ద వ్యక్తులే భయభ్రాంతులకు గురి అయినప్పుడు అల్లాహ్ సేహ్నాన్ని ఎవరైనా పొందినచో ప్రపంచం అతని పాదాల క్రిందికి రాకుండా ఏలా ఉండగలదు. కావున స్వచ్ఛమైన ధర్మాన్ని

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 05 MAY 2022 Issue No. 18.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

పొంది మానవుడు ప్రపంఛము నంతయు జయించగలడు. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఈ విషయాలు సహాబాలకు లభించెను. వారు ప్రపంచ పరంగా వీటిని సాధించుకొనలేదు. ప్రపంచమే వారికి లభించినది, అది కూడ ధర్మబద్ధంగా లభించింది. దీని కొరకు విశ్వాసం తప్పనిసరి. అల్లాహ్ అనుగ్రహమును ఆకర్శించు విశ్వాసం కావలెను. ఒక వ్యక్తికి సంపూర్ణ విశ్వాసం లభించిన తదుపరి అతను ఉన్నతమైన సుగుణాలను ఏలా వదులుకోగలడు. ఒక వేళ సుగుణాలన్నింటిని మానవుడు అలవర్చుకొని వాటిని అనుసరించినచో నీతి, నిజాయితి, సత్యము, దైవభీతి మరియు పవిత్రత అన్నియు అతనికి లభించును. దాని సత్ఫలితముగా విజ్ఞానం, వివేకం, నైపుణ్యం, మరియు శక్తి సామర్థ్యములు అతనికి లభించును. తద్వారా వాటిని ఆఛరించువారగుదురు. దీని వలన ప్రపంచం కూడ లభించును. కావున విశ్వాసి ఆధ్యాత్మిక అనుబంధం కొరకు అన్నింటిని మించిన ప్రాధాన్యం ఇచ్చుటకు ప్రయత్నించవలెను. కేవలం నోటి ద్వారా అంగీకారం తెల్పువారిలా ఉండకూడదు. అల్లాహ్ పై అభిమానం నోటి ద్వారా కాకుండ హృదయం ద్వారా వ్యక్త పరచవలెను. ఇలా సాధ్యమైనప్పుడే మానవుడు అన్నింటిపై విజయం సాధించగలడు.

ఎప్పటివరకైతే మానవుడు ప్రావీణ్యతను సాధించడో అప్పటి వరకు బహుమానమును పొందలేడు. ధర్మమును అనుసరించుటలో కూడ ప్రావీణ్యతే లాభమును చేకూర్చును. దాని సాధన కొరకు ప్రయత్నించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెల్పుచుండేవారు. నేడు ఎవరైతే నాతో పూర్తి అనుబంధమును కలిగియుందురో వారే నా నుండి లాభమును పొందెదరు. లేదా పూర్తిగా వ్యతిరేకించేవారు కూడ లాభం పొందెదరు. ఉదా॥ మౌల్వి సనా ఉల్లా అమృతసర్ మొ॥ వారు. వారికే లాభము చేకూరుతున్నది. ఇతర చిన్న, చిన్న మౌల్వీలను ఎవరు పలకరించడం లేదు. లేదా సంపూర్ణ విశ్వాసం కలిగిన వారే లాభం పొందుచున్నారు. నామ మాత్రపు అనుబంధం వారికి ప్రయోజనం చేకూర్చదు. ఒకవేళ మానవుడు దైవమార్గంలో నడిచినచో పూర్వీకులకు లభించిన ప్రయోజనమే అతనికి లభించును. ఈ కాలంలో కూడ ఇలా సాధ్యామగును. ఒక వేళ మానవుడు పూర్తి నిష్టతో ప్రయత్నించినచో ఇది సాధ్యమగును. అల్లాహ్‌కు ఎవరితో శత్రుత్వం లేదు. మనము పరిపూర్ణంగా అతని ముందు మోకరిల్లవలెను. అతని సన్నిధిలో మనము పడిపోయినచో అన్నియు వాటికవే లభ్యమగును. ఏ ప్రగతి మన అదృష్టంలో ఉండునో అవి మనకు తప్పక దానికదియే లభించును. సామెత ఉన్నట్లుగా నిప్పు వద్ద ఉన్నచో శరీర భాగములన్నియు వాటికవే వేడెక్కును. అలాంటప్పుడు ఒకవ్యక్తి అన్నింటిని విడనాడి దైవమార్గమును అనుసరించినప్పుడు దైవానుగ్రహము లభించక పోవడమనేది ఎలా సాధ్యమగును?.

కావున మనము అల్లాహ్ అనుగ్రహములను పొందుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ పంపిన ధర్మవాస్తవమును గ్రహించవలెను. అలాహ్ ప్రేమను ఒక శారీరక భాగమువలే అంతర్గతం చేసుకొనవలెను. ఈ ఆంశమే మన ప్రవర్తనలను ఉన్నత శిఖరానికి చేర్చును. ప్రపంచ ప్రగతిని కూడ సాధించిన వారమగుదుము. అల్లాహ్ తాలా కాంతి నుండి కొంత భాగము పొందుటకు ప్రయత్నించినప్పుడే వాస్తవంగా అతని అనుగ్రహమును పొందగలము. ఏప్పుడైతే మనము ఒక పట్టుదలతో ఆ కాంతిని పొందుటకు ప్రయత్నించెదమో అప్పుడే అసత్యమనే అంధాకారములు వాటికవే మన నుండి దూరమగును. సోమరితనం, మోసం, దోపిడి, మరియు ఇతర చెడులు ఏవైతే ఉన్నాయో ఇతరుల హక్కును ఆక్రమించడం మొ॥ నవి అంధాకారములు. ఇవి కూడ అల్లాహ్ కాంతి వలన వాటికవే దూరమగును. మన సద్గుణములు ఉన్నత స్థాయిని చేరుకొనును. అంతే గాకా ప్రపంచపరంగా కూడ అభివృద్ధి సాధించెదము. ఈ సమాజంలో ఉంటు మనము మన సంతానాన్ని ప్రపంచ చెడుల నుండి కాపాడుకోదలచినచో ధర్మమును, ప్రవర్తనలను జోడిగా భావించుకోకూడదు. ప్రపంచ ప్రగతిని కూడ ధర్మానికి అనుసంధానం చేస్తూ వారిని అనగా వారి సంతానాన్ని ధర్మముతో అనుసంధానం చేయవలెను. అంతేగాక మనము కూడ అల్లాహ్‌తో వాస్తవమైన అనుబంధాన్ని ఏర్పర్చుకొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ మనందరికి ఈ అవకాశం అనుగ్రహించుగాక! (ఆమీన్)

## జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌లో ప్రవేశ ప్రకటన 2022

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 1906లో “ధార్మిక శాఖ”ను ప్రారంభించిరి. అనంతరం అది జామిఅ అహ్మదియ్య (ధార్మిక కళాశాల)గా మారెను. ధార్మిక పండితులను, ముబల్లిఘీన్లను సిద్ధము చేయుట దీని ఉద్దేశము. గత 116 సం॥ల నుండి ఈ జామిఅ నుండి వందలాది పండితులు, ముబల్లిఘీన్లు విద్యాభ్యాసం చేసి దేశ, విదేశాలలో ప్రచార బాధ్యతలు అందించిరి. నేటికి కూడ అందించుచున్నారు. అల్‌హందులిల్లాహ్. ఇన్షాఅల్లాహ్ ఈ పరంపర సదా కొనసాగును. ఈ పరంపరను కొనసాగించుటకు ప్రతి సం॥ జామిఅ అహ్మదియ్యలో విద్యార్థులకు ప్రవేశం కల్పించబడును. కనుక ప్రవేశము కొరకు ఉత్తరము వ్రాసి ప్రవేశ పరీక్ష Model Papers & Pattern తెప్పించుకోగలరు. తమ ప్రాంత ముబల్లిఘ్/ముఅల్లిమ్ గారితో పాఠ్యాంశము ప్రకారము మంచిగా సిద్ధము కాగలరు. ప్రవేశ నిబంధనలు ఇట్లు గలవు.

**(1)** ఔత్సాహికుడు కనీసం 10వ తరగతి ఉత్తీర్ణుడగుట అనివార్యము. 10వ తరగతిలో కనీసం 50% మార్కులు పొందిన విద్యార్థులకే ప్రవేశము లభించును.

**(2)** ప్రవేశ పత్రమును జాగ్రత్తగా పూరించి 15 జూలై 2022 వరకు ప్రిన్సిపల్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌కు రిజిస్ట్రి ద్వారా పోస్టు చేయవలెను. జామిఅ అహ్మదియ్య కార్యాలయము ప్రవేశ పత్రమును నిశితంగా పరిశీలించి ఔత్సాహిక విద్యార్థునికి వ్రాతపూర్వకముగా లేదా ఫోన్ ద్వారా సమాచారమందించును. సమాచారము అందిన యెడల 1 ఆగస్టు 2022 వరకు ఖాదియాన్ చేరవలెను.

**(3)** 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి వయసు 17 సం॥లు, ఇంటర్మిడియేట్ ఉత్తీర్నులైన వారికి 19 సం॥లు మించరాదు. వయసు విషయములో పవిత్ర ఖుర్‌ఆన్ (హుఫ్ఫాజ్) కంఠస్తులకు మినహాయింపు ఇవ్వబడును.

**(4)** ప్రవేశ ఓత్సాహికులకు 3 ఆగస్టు 2022 తేదీన ఉ॥ 9 గం॥లకు జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌లో వ్రాత పరీక్ష నిర్వహించబడును. ఇందులో పవిత్ర ఖుర్‌ఆన్, హదీస్, ఇస్లాం, అహ్మదియ్యత్, ధార్మిక విషయములు, అరబ్బి, ఉర్దు, గణిత శాస్త్రము, అంగ్లము, జనరల్ నాలెడ్జ్ మొ॥ గురించి సంక్షిప్త ప్రశ్నలు ఇవ్వబడును. వ్రాత పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్‌వ్యూ నిర్వహించబడును. అందులో పవిత్ర ఖుర్‌ఆన్ నాజిరహ్, ఉర్దు పుస్తకము, ఆంగ్ల పత్రిక చదివించబడి వినబడును. ఇంకా ధార్మిక విషయములు, జనరల్ నాలెడ్జ్, విద్యార్థుని ఆసక్తి తెలుసుకొనుటకు ప్రశ్నలు అడుగబడును.

**(5)** ఇంటర్‌వ్యూలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నూర్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించబడును. వైద్య పరీక్షలో సంతృప్తికర నివేదిక వచ్చిన ఔత్సాహికులకు జామిఅలో అహ్మదియ్యలో షరతులతో కూడిన ప్రవేశము కల్పించబడును. అనంతరం ఎప్పుడైనా విద్యార్థి జామిఅ అహ్మదియ్య విద్యాభ్యాస సమయములో అనాసక్తి, నిర్లక్ష్యము లేదా జామిఅ అహ్మదియ్య, హాస్టల్ నిబంధనలకు విరుద్ధముగా వ్యవహరించినచో అతన్ని జామిఅ నుండి తొలగించబడును.

**(6)** గౌ॥ అమీర్లు, అధ్యక్షులు, ముబల్లిఘీన్లు, మఅల్లిమీన్ గార్లతో మనవి చేయునది ఏమనగా మంచి, నిపుణులైన విద్యావంతులు, ముబల్లిఘీన్లను సిద్ధము చేయుటకు చురుకైన, ప్రతిభ గల, ధార్మిక సేవ చేయు ఉత్సాహము, సత్కార్య స్వభావము గల విద్యార్థులను ఎంపిక చేసి ప్రవేశ పాఠ్యాంశము ప్రకారము మంచిగా చదివించి నిర్ణీత తేదీన ఖాదియాన్‌కు పంపగలరు. జమాకుముల్లాహు తాలా అహ్‌సనల్ జజా.

**సంప్రదింపులకు ఫోన్ నంబర్లు:**

01872-500102, 09646934736, 09463324783

**సూచన:** ప్రవేశ పత్రములో ఔత్సాహిక విద్యార్థి తన టెలిఫోన్ నం. లేదా మొబైల్ ఫోన్ తప్పక వ్రాయవలెను. ఇటులనే తమ జమాఅత్ అధ్యక్షుల వారి టెలిపోన్ నం., మొబైల్ నం. కూడ వ్రాయవలెను.

(ప్రిన్సిపల్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz